Follow: @ANNTELUGU

ANN తెలుగు

27-10-2025

# మహా పత్రిక

సోమవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 321 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## ఆ లక్కీ భాస్కర్స్ ఎవరో?

### నేడు కలెక్టర్ల చేతుల మీదుగా మద్యం దుకాణాల లాటరీ

**హైదరాబాద్, మహా:** మద్యం దుకాణాల లైసెన్స్‌ల ఎంపికను తెలంగాణ ప్రభుత్వ నిర్వహించనుంది. సోమవారం లాటరీ పద్ధతిలో షాపులను ఎంపిక చేయనున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్ల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని జరపనున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల లాటరీ కోసం పూర్తి ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో 2,620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా శంషాబాద్‌లో 100 మద్యం షాపులకు 8,536 దరఖాస్తులు, సరూర్‌నగర్‌లో 134 మద్యం షాపులకు 7,845 దరఖాస్తులు వచ్చాయి. మేడ్చల్‌లో 114 మద్యం షాపులకు 6,063 దరఖాస్తులు మల్కాజిగిరిలో 88 మద్యం షాపులకు 5,168 దరఖాస్తులు వచ్చాయి. అత్యల్పంగా కుమురంభీంలో 32 మద్యం షాపులకు 680 దరఖాస్తులు వచ్చాయి.

**టాప్ న్యూస్**

### బీఆర్ఎస్ చరిత్ర ఈ ఉపఎన్నికతో ముగిసిపోతుంది



- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- గత బీఆర్ఎస్ పాలన మొత్తం అవినీతి, విధ్వంసమే
- హైదరాబాద్‌ను 'మినీ ఇండియా'గా మార్చడమే సీఎం రేవంత్ లక్ష్యం

02

### హరీశ్ రావు.. పనికి రాని మాటలొద్దు



- ఎవరి చెంప చెల్లు మంటదో.. ఎవరి గూబ గుయ్ మంటదో 11న చూద్దాం
- కేసీఆర్ లక్ష ఇండ్లు ఎక్కడ కట్టాడో చూపించాలి
- హరీశ్ రావుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్

03

### అక్టోబరులో వెల్లువెత్తిన టూవీలర్ అమ్మకాలు



- పండగ సీజన్ డిమాండ్‌తో ఊపందుకున్న అమ్మకాలు
- హీరో, బజాజ్, రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల్లో వృద్ధి
- ఈ ఏడాదిలో అత్యధికంగా 1.85 మిలియన్ యూనిట్ల నమోదు

02





## మారిందేమీ లేదు!

- భూసమస్య ఎక్కడివి అక్కడే
- ధరణి పోయిన ఆగని అవినీతి
- పోర్టల్ పేరు మారినా, పనుల దారి పాతదే!
- కాంగ్రెస్ భూభారతి పోర్టల్ రైతుల ఆవేదనకు ప్రతిరూపం!
- భూభారతి పోర్టల్‌లో 10 ప్రధాన లోపాలు

వివరాలు 2లో



## నవంబర్ 3 నుంచి కాలేజీలు బంద్

- ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని ఫతి డిమాండ్
- వచ్చే నెల 1లోగా మిగిలిన రూ.900 కోట్లు ఇవ్వాల్సిందేనని అల్టిమేటం

వివరాలు 2లో

# జూబ్లీహిల్స్ రంగంలోకి సీఎం

## ఇక ప్రచారం దుమ్ముదుమారమే

### రేవంత్ ప్రచారంతో పెరగనున్న జోరు.. ఈనెల 30, 31 తేదీల్లో రోడ్ షోలు



**హైదరాబాద్, మహా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి రాబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం కోసం రాజకీయవర్గాలు, కాంగ్రెస్ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అకాలమరణంతో ఈ ఉప ఎన్నిక రాగా, ఇప్పటికే బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటయ్యాయన్న ప్రచారాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఇక సీఎం నేరుగా రంగంలోకి దిగి రోడ్ షో లు నిర్వహిస్తే ప్రచారం మరింత వేడెక్కనుందని, కాంగ్రెస్ అభ్యర్థికి అడ్వాంటేజ్ గా మారుతుందని రాజకీయ వర్గాలు లెక్క గడుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం ప్రచార షెడ్యూల్‌ను హస్తం పార్టీ నేతలు ఖరారు చేశారు. నాలుగు రోడ్ షోలు, ఒక బహిరంగ సభలో సీఎం రేవంత్ పాల్గొనబోతున్నారు. ఈ నెల చివరిలో పోలీస్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభ నిర్వహించాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అక్టోబర్ 30, 31, నవంబర్ 4, 5వ తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోలు జరగబోతున్నాయి. కాంగ్రెస్ తరపున ప్రచారంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొనబోతున్నట్లుగా కాంగ్రెస్ నేతలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టింది.

02

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

## బీజేపీ మతం పేరుతో ఓట్లు దండుకుంటోంది

### మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డినే

అందరం హైకమాండ్ రాడార్‌లో ఉన్నాం.. లిమిట్స్ లో ఉండాలి

మీడియా చిట్ చాట్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్

కొందరు ఎమ్మెల్యేలకు కూడా డీసీసీలు



**ఢిల్లీ, మహా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు మాదే, మంచి మెజారిటీతో గెలుస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేస్2 విస్తరణ విషయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డంకిగా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మెట్రో పనులు చేపట్టేలా ఆయన ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. ఆదివారం ఢిల్లీ వేదికగా మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ చేశారు. కిషన్‌రెడ్డి మెట్రో కోసం కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని నిలదీశారు. మెట్రోఫేస్2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డినేనని ఆరోపించారు. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మెట్రోఫేస్2 పూర్తి చేయాలని కోరారు. 'మా ప్రభుత్వం జూబ్లీహిల్స్‌లో 46 వేల ఇళ్లకు సంక్షేమ పథకాలు అందిస్తోంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువవుతున్నాయి. ఇది మా బలం," అని ఆయన పేర్కొన్నారు.

మిగతా 2లో

## కంది శ్రీనివాస రెడ్డి బావమరిది అఖిల్ రెడ్డి హఠాన్మరణం

### చిన్న వయసులో గుండె పోటుతో కన్నుమూసిన యువకుడు

గుండెలవిసేలా రోదించిన కుటుంబ సభ్యులు, మిత్రులు

స్వస్థలం బేల మండలం సిర్సన్నలో ముగిసిన అంత్యక్రియలు

వేలాది మందితో కిక్కిరిసిసన గ్రామం



**ఆదిలాబాద్, మహా :** ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన బావమరిది గడ్డం అఖిల్ రెడ్డి (28) గుండె పోటుతో మృతి చెందారు.

మిగతా 2లో

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,25,620 |
| 22 క్యారెట్ | 1,15,150 |
| సిల్వర్ (కేజీ) | 1,55,000 |

**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 84,211.88 |
| నిఫ్టీ ↗ | 25,795.15 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.55 | 166.5 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.55 | 166.5 |
| రిటైల్ గుడ్డు ధర | 5.88 | 176.49 |

## అర్వింద్ చిట్టా త్వరలో బయట పెడతా..

### ఎంపీ పదవికి రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుంది

బీజేపీ ఎంపీ అర్వింద్‌కు కల్వకుంట్ల కవిత కౌంటర్

బీఆర్ఎస్ ఏకపక్షంగా తనను బయటకు పంపిందని ఆవేదన

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్



**నిజామాబాద్, మహా:** ఎంపీ అర్వింద్ రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుందని, అతని చిట్టా త్వరలోనే బయట పెడతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. బీఆర్ఎస్ ఏకపక్షంగా తనను బయటకు పంపిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో అన్ని బాధ్యతలకు తాను రాజీనామా చేసి.. మళ్లీ జనం ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. ఎవరి పనితీరు ఏమిటో రివ్యూ చేసుకుని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదని తెలిపారు. జనంబాటకు చాలామంది అండగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. జనంబాట చేపట్టిన తనపై ఓ ఎంపీ లేనిపోని ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు కవిత. ఆదివారం నిజామాబాద్ జిల్లాలో రెండో రోజు కవిత జనంబాట కొనసాగింది. మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో కవిత పర్యటించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను అణచి వేస్తోందని ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ కోసం జనంబాట పట్టానని ఉద్ఘాటించారు. ప్రతీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేపడతానని వివరించారు. మునిగిపోయే పడవ కాంగ్రెస్‌తో తనకేం ఏం సంబంధమని కవిత ప్రశ్నించారు.

మిగతా 2లో

## రాష్ట్రమంతా తిరిగినా కవితకు 400 ఓట్లు కూడా రావు

### ఉద్యమకారులకు ఏం చేశారని కేసీఆర్‌ను అడుగు

అక్రమంగా సంపాదించిన సొమ్ముతో న్యాయం చేయండి

బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్, మహా:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత 'జాగృతి జనం బాట'పై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్రమంతా తిరిగినా కల్వకుంట్ల కవితకు 400 ఓట్లు కూడా రావని జోస్యం చెప్పారు. ఓ న్యూస్ చానల్‌తో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ హయాంలో ఉద్యమకారులకు ఎందుకు న్యాయం చేయలేదో ఫామ్ హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌ను కవిత అడగాలన్నారు. కేసీఆర్, కేటీఆర్, కవిత అక్రమంగా సంపాధించిన కోట్లాది రూపాయలు తీసుకువచ్చి అమరవీరుల కుటుంబాలకు ఇచ్చి న్యాయం చేయాలన్నారు. నాలుగు సంవత్సరాలు కాదు కదా నాలుగు జన్మలెత్తినా ప్రజలు కవితకు ఓట్లు వేయరన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండా కవితను ఎవరూ పట్టించుకోరని, కేసీఆర్ ఫోటోతోనే కవిత తన జీవితంలో ఒక్క సారి ఎంపీ అయ్యారని విమర్శించారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ పరిస్థితిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అడగాలన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని బీజేపీ ఎన్ని స్థానాలు గెలవబోతోంది అనేది చెప్పగలను కానీ జూబ్లీహిల్స్ నేనెట్లా చెప్పగలనని వ్యాఖ్యానించారు.



# జూబ్లీహిల్స్ రంగంలోకి సీఎం

## ఇక ప్రచారం దుమ్ముదుమారమే

### రేవంత్ ప్రచారంతో పెరగనున్న జోరు.. ఈనెల 30, 31 తేదీల్లో రోడ్ షోలు



హైదరాబాద్, మహా: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి రాబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం కోసం రాజకీయవర్గాలు, కాంగ్రెస్ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అకాలమరణంతో ఈ ఉప ఎన్నిక రాగా, ఇప్పటికే బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటయ్యాయన్న ప్రచారాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఇక సీఎం నేరుగా రంగంలోకి దిగి రోడ్ షో లు నిర్వహిస్తే ప్రచారం మరింత వేడెక్కనుందని, కాంగ్రెస్ అభ్యర్థికి అడ్వాంటేజ్ గా మారుతుందని రాజకీయ వర్గాలు లెక్క గడుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం ప్రచార షెడ్యూల్‌ను హస్తం పార్టీ నేతలు ఖరారు చేశారు. నాలుగు రోడ్ షోలు, ఒక బహిరంగ సభలో సీఎం రేవంత్ పాల్గొనబోతున్నారు. ఈ నెల చివరిలో పోలీస్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభ నిర్వహించాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అక్టోబర్ 30, 31, నవంబర్ 4, 5వ తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోలు జరగబోతున్నాయి. కాంగ్రెస్ తరపున ప్రచారంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొనబోతున్నట్లుగా కాంగ్రెస్ నేతలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ప్రతి రోజు మంత్రులు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పర్యటించేలా ప్లాన్ చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు నేరుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి సంబంధించిన షెడ్యూల్ ఖరారు చేసింది. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు కవర్ అయ్యేలా సీఎం రేవంత్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ను ఖరారు చేశారు. ఎన్నికల ప్రచారంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి మరిన్ని వరాలు ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే 150 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఏం చేస్తారు అనేదానిపై సీఎం రేవంత్ మరిన్ని వరాలు ప్రకటించే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం, అభ్యర్థి ఎంపికలో సీఎం వ్యూహం కలిసి వచ్చే అంశాలుగా భావిస్తున్నారు.

# మారిందేమీ లేదు!

## భూసమస్య ఎక్కడివి అక్కడే

- ధరణి పోయిన ఆగని అవినీతి
- పోర్టల్ పేరు మారినా, పనుల దారి పాతదే!
- కాంగ్రెస్ భూభారతి పోర్టల్ రైతుల ఆవేదనకు ప్రతిరూపం!
- భూభారతి పోర్టల్‌లో 10 ప్రధాన లోపాలు






**ఖమ్మంబ్యూరో, మహా:** *భూమి అంటే రైతు ప్రాణం. ఆ భూమిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత.కానీ తెలంగాణ రైతులు ఈ మాటను ఇప్పుడు వ్యంగ్యంగా మాత్రమే పలుకుతున్నారు. ఎందుకంటే, ధరణి తర్వాత వచ్చిన భూభారతి కూడా రైతుల జీవితాల్లో న్యాయం చేయక, కొత్త అవినీతి, కొత్త ఇబ్బందుల సంకెలగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణిలో అక్రమాలు జరిగాయి, మేము వాటిని సరిదిద్దుతాం" అని గొప్పలు చెప్పింది. కానీ భూభారతి అనే కొత్త పోర్టల్ ప్రారంభం తర్వాత భూముల క్లియరెన్స్ కోసం ప్రజలు పడుతున్న తిప్పలు చూస్తే, పాత సమస్యలకు కొత్త ప్యాకేజింగ్ మాత్రమేనన్న అభిప్రాయం ప్రతి రైతు నోట వినిపిస్తోంది.ప్రజల సమస్యల పరిష్కారం కంటే అధికారుల దోపిడీకి వేదికగా మారిన ఈ పోర్టల్ ఇప్పుడు "భూమి కోసం భూహారతి" అనే వ్యంగ్యప్రతీకగా నిలుస్తోంది*

***భూభారతి తోమారింది ఏమీ లేదు***

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిలో అక్రమాలు, భూముల దందాలు జరిగాయి అని తీవ్ర విమర్శలు చేసింది. అందుకే, భూభారతి పోర్టల్‌ను ప్రవేశపెట్టి పారదర్శకతను పెంచుతామని హామీ ఇచ్చింది. కానీ రైతులు చెబుతున్నారు . ధరణి కాలంలో ఒకసారి తిరిగేవాళ్లం, ఇప్పుడు మూడు సార్లు తిరగాలి!" ఫైళ్ల క్లియరెన్స్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ప్రజలకు, "చేతులు తడపకపోతే ఫైల్ కదలదు" అనే మాట మామూలైపోయింది. మండల తహసీల్దార్ కార్యాలయాల నుంచి ఆర్డీవో కార్యాలయాల వరకు ..ఇంత ఇస్తేనే సంతకం. అంత ఇస్తేనే క్లియర్' అనే లావాదేవీలు నిత్యకృత్యమయ్యాయి.

***అవినీతి వలలో భూభారతి***

ప్రజల సమస్యల పరిష్కారం కోసం తీసుకొచ్చాం అనే ప్రభుత్వం మాట ఇప్పుడు వ్యతిరేకంగా మారింది. భూభారతి పోర్టల్ పేరుతో రెవెన్యూ అధికారులు కొత్త రకమైన రుసుము వ్యవస్థను అమలు చేస్తున్నారు. డబ్బు లేకపోతే ఫైల్ నిలిపివేయడం, తహసీల్దార్ కార్యాలయం నుంచి కదలనివ్వకపోవడం వంటి ఘటనలు విస్తారంగా జరుగుతున్నాయి.ఇదే విషయం జిల్లా కలెక్టర్ల దృష్టికి వచ్చినా, కింది స్థాయి అధికారుల మీద కఠిన చర్యలు తీసుకోవడంలో లోపం కనిపిస్తోంది.

***భూమి మాది, ఫైలు వాళ్లది***

మా పూర్వీకుల భూమి మాది కానీ, ఇప్పుడు దానిపై హక్కు రుజువు చేసుకోవాలంటే వందల రూపాయల కింద 'రేటు' చెప్పే అధికారుల దయ మీదే ఆధారపడాలి. ఫైల్ కదలాలంటే మేము లంచం ఇవ్వాలి, లేకపోతే నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాలి. ఇది ఏ న్యాయం?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

***సగం సమస్యలకు కూడా పరిష్కారంలేదు***

ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు భూభారతిలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు దాదాపు 30,000 దరఖాస్తులు వచ్చాయి.ఇవన్నీ మిస్సింగ్ సర్వే నంబర్లు, మ్యుటేషన్ పెండింగులు, నిషేధిత జాబితాలు, సరిహద్దు తగాదాలు వంటి అంశాలకు సంబంధించినవే. అయితే ఇప్పటివరకు సగం కూడా పరిష్కారానికి నోచుకోలేదు.ఒక్కో దరఖాస్తు కింద 3-4 స్థాయిల పరిశీలన ఉండటంతో పాటు..సర్వే రిపోర్టు ఇవ్వడానికి కూడా రేటు ఉంది" అనే పరిస్థితి భూభారతి పేరును చెడగొడుతోంది.

***భూభారతి పోర్టల్‌లో 10 ప్రధాన లోపాలు***

***టెక్నికల్ లోపాలతో అడ్డంకి***

భూభారతి పోర్టల్ ప్రారంభించిన వెంటనే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బంది - సాంకేతిక లోపాలు. సైట్ తరచుగా డౌన్ అవ్వడం, డేటా సరిగా అప్లోడ్ కాకపోవడం, సర్వర్ ఎర్రర్స్ రావడం వల్ల సాధారణ రైతు గంటల తరబడి సర్వీస్ సెంటర్‌ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి.

***యూజర్ ఫ్రెండ్లీ వ్యవస్థ లేకపోవడం***

ధరణితో పోలిస్తే భూభారతి ఇంటర్‌ఫేస్ మరింత క్లిష్టంగా ఉందని రైతులు చెబుతున్నారు.సాధారణ పేద రైతు లేదా గ్రామీణ వాడికి సిస్టమ్ ఎలా ఆపరేట్ చేయాలో అర్థం కాకపోవడం వలన, మధ్యవర్తులు మళ్లీ రంగప్రవేశం చేస్తున్నారు.దీంతో అవినీతి మరింత పెరిగింది.

***సర్వే నంబర్ల లోపాలే ప్రధాన సమస్య***

భూముల రికార్డుల్లో మిస్సింగ్ లేదా తప్పుగా నమోదైన సర్వే నంబర్లు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. వేలాది మంది రైతులు సర్వే తప్పులు సరిచేయించుకోవడానికి నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సాంకేతికత ఉన్నా - గ్రౌండ్ లెవెల్ వాస్తవాల్ని సరిచేయడానికి మానవ జోక్యం తప్పడం లేదు.

***మ్యుటేషన్ల ఆలస్యం...రైతుల వేదన***

భూమి రిజిస్ట్రేషన్ అయిన తర్వాత మ్యుటేషన్ జరగడం సాధారణ ప్రక్రియ.కానీ భూభారతిలో మ్యుటేషన్‌లు నెలల తరబడి పెండింగ్‌లో ఉండడం వల్ల రైతులు పాస్‌బుక్స్, రుణాలు, భూ రికార్డుల సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

****నిషేధిత జాబితాలో తప్పులు""**

భూభారతి పోర్టల్‌లోని నిషేధిత జాబితా లో తప్పులు విపరీతంగా ఉన్నాయి.వ్యక్తిగత భూములు కూడా పొరపాటున ప్రభుత్వ భూములుగా చూపించడం వల్ల యజమానులు తమ హక్కు రుజువు చేసుకోవడం అసాధ్యమవుతోంది.

***రెవెన్యూ అధికారుల దోపిడీ***

పోర్టల్ ఆన్‌లైన్ అయినా రెవెన్యూ అధికారుల లంచం వ్యవస్థ ఆఫ్‌లైన్‌లోనే కొనసాగుతోంది. ఫైల్ క్లియర్ కావాలంటే ఇంత ఇవ్వాలి అన్న ఫీజు వ్యవస్థ ఇంకా గట్టిగానే ఉంది.కలెక్టర్లు, ఆర్డీవోలు సూచనలు ఇచ్చినా కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం మారడం లేదు.

***సదస్సులు ఫలించని ప్రజాసంబంధాలు***

ప్రతి జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు పేరు కోసం మాత్రమే మారాయి. వందలాది దరఖాస్తులు తీసుకున్నా, వాటిలో సగం కూడా పరిష్కారానికి రాకుండా పెండింగ్‌లోనే ఉన్నాయి.రైతుల ఫిర్యాదులను లిపిబద్ధం చేయడం తప్ప, పరిష్కారం కనబడడం లేదు.

***వ్యవస్థలో సమన్వయం లేకపోవడం***

భూభారతి పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులు,ఆర్ ఐ తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ వంటి పలు స్థాయిల పరిశీలనకు వెళ్లాలి.కానీ ఈ స్థాయిల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో ఫైళ్లు ఒక దశలోనే ఆగిపోతున్నాయి.దీంతో పనులు నెలల తరబడి ఆలస్యమవుతున్నాయి.

***ఎటువంటి పబ్లిక్ మానిటరింగ్ లేకపోవడం***

పోర్టల్‌లో ప్రజలు తమ దరఖాస్తుల స్థితిని స్పష్టంగా తెలుసుకునే అవకాశం లేకపోవడం మరో లోపం. ఫైల్ ఎక్కడ ఆగిపోయింది, ఎవరి వద్ద ఉంది" అనే వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో లేవు. దీంతో రైతు పూర్తిగా అధికారుల దయ మీదే ఆధారపడాల్సి వస్తోంది.

***బాధ్యత లేని వ్యవస్థ***

అన్ని ఫిర్యాదులు, సాంకేతిక లోపాలు తెలిసినా.. ఇప్పటివరకు ఏ అధికారిని బాధ్యత వహింపజేయలేదు. అవినీతి, ఆలస్యం, నిర్లక్ష్యం పట్ల చర్యలు తీసుకోవడంలో నిర్లిప్తత కనిపిస్తోంది. ప్రభుత్వం స్థాయి నుంచి గట్టి పర్యవేక్షణ లేకపోతే, భూభారతి ప్రజల భూములను కాక, సమస్యలను మాత్రమే నమోదు చేసే పోర్టల్‌గా మిగిలిపోతుంది.

## కంది శ్రీనివాస రెడ్డి బావమరిది అఖిల్ రెడ్డి హఠాన్మరణం

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుప్పుడిప్పుడే బావ అడుగు జాడల్లో ఎదుగుతూ ఆయన కనుసన్నల్లో పలు ఫౌండేషన్ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఎంతో భవిష్యత్ ఉన్న అఖిల్ రెడ్డి ఆకస్మికంగా కన్నుమూసారు. ఉదయం గుండెపోటుతో ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన అఖిల్, చికిత్స పొందుతూనే ఆకాల మరణం చెందారు. దీంతో ఇరుకుటుంబాలతో పాటు ఆయన సన్నిహితులు మిత్రులు కంది శ్రీనివాస రెడ్డి అభిమానులు కాంగ్రెస్ శ్రేణులతో పాటు స్వగ్రామం సిర్సన్నలో విషాదఛాయలు అలుముకున్నాయి. నివాసం వద్ద కడసారి అఖిల్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించేందుకు బంధువులు, మిత్రులు కాంగ్రెస్ శ్రేణులతో పాటు పట్టణ ప్రముఖులు, బీజేపీ, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, ఎంఐఎం పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేలాదిమంది అశ్రునయనాల మధ్య అఖిల్ రెడ్డి అంతిమయాత్ర సాగింది. అఖిల్ రెడ్డి తండ్రి రమేష్ రెడ్డి చితికి నిప్పంటించారు. ఇక సెలవ్ ..అంటే అందరూ కన్నీటి వీడ్కోలు పలికారు.

## నవంబర్ 3 నుంచి కాలేజీలు బంద్

- ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని ఫతి డిమాండ్
- వచ్చే నెల 1లోగా మిగిలిన రూ.900 కోట్లు ఇవ్వాల్సిందేనని అల్టిమేటం

**హైదరాబాద్, మహా:** ఫీజు రియంబర్స్‌మెంట్ విషయంలో కాంగ్రెస్ సర్కారుకు ప్రభుత్వానికి ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు మరోసారి హెచ్చరిక చేశాయి. ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు చెల్లించకపోతే నవంబర్ 3 నుంచి కాలేజీలను బంద్ చేయిస్తామని ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య స్పష్టం చేసింది. రూ.900 కోట్ల బకాయిలు ఇవ్వకుంటే మళ్లీ బంద్ తప్పని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్స్ చైర్మన్ ఎన్ రమేశ్ హెచ్చరించారు. రూ.1200 కోట్లకు రూ.300 కోట్లే ఇచ్చారని రమేశ్ ఆరోపించారు. నవంబర్ ఒకటో తేదీలోగా మిగిలిన రూ.900 కోట్లు ఇవ్వాల్సిందేనన్నారు. మిగతా బకాయిలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకుంటే కాలేజీలు నడుపలేమని.. మంత్రులు తమకు సహకరించడం లేదని ఆరోపించారు. బకాయిలు అడిగితే మాపై విచారణలు చేస్తున్నారని విమర్శించారు. భయపెడితే ఊరుకోమని.. ఒక్క పోలీసును కూడా కాలేజీలోకి రానివ్వమని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఫీజు రీయింబర్స్ విషయంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బంద్‌కు పిలుపునివ్వడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుసార్లు బకాయిల చెల్లించకపోతే బంద్‌కు వెళ్తామని కాంగ్రెస్ సర్కారుకు అల్టిమేటం జారీ చేశాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1200కోట్ల వరకు ఉండగా.. దీపావళిలోగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఇప్పటి వరకు కేవలం రూ.200కోట్లు మాత్రమే చెల్లించారని యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. రూ.8వేలకోట్లకుపైగా బకాయిలు ఉన్నాయని ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య పేర్కొంటున్నది.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

## బీజేపీ మతం పేరుతో ఓట్లు దండుకుంటోంది

### మెట్రోఫేస్-2ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డినే

అందరం హైకమాండ్ రాడార్‌లో ఉన్నాం.. లిమిట్స్ లో ఉండాలి

మీడియా చిట్ చాట్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్

కొందరు ఎమ్మెల్యేలకు కూడా డీసీసీలు

(మొదటిపేజీ తరువాయి)

గత దశాబ్దంగా ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుస్తున్నప్పటికీ, ఓటు చోరీ ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి నుంచి పోరాడుతున్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని పరిస్థితులను కాంగ్రెస్ హైకమాండ్ దృష్టిలో ఉంచుకుందని, అందరూ దాని రాడార్‌లో ఉన్నారని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. "మంత్రుల మధ్య గొడవలు ముగిసిన అధ్యాయం. ఎవరైనా జాగ్రత్తగా మాట్లాడాలి. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి," అని ఆయన సూచించారు. కొండా సురేఖ, కడియం శ్రీహరి మధ్య ఇటీవల జరిగిన వివాదంపై మాట్లాడుతూ, "కొందరు అలా మాట్లాడకూడదు. పోలీసుల వల్ల కొంత గందరగోళం జరిగింది, అది కమ్యూనికేషన్ గ్యాప్ మాత్రమే," అని వివరించారు. ఈ సమస్యలపై హైకమాండ్‌కు రిపోర్ట్ సమర్పించామని తెలిపారు. కొంతమంది ఎమ్మెల్యేలకు డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. "ఎమ్మెల్యేలు డీసీసీ బాధ్యతలు తీసుకోవడం మంచిది. ఇవి డబుల్ పోస్టులుగా చూడకూడదు," అని ఆయన అన్నారు. కుటుంబాలు పార్టీలో సేవలు అందిస్తుంటే అడ్డంకి ఉండదని, కానీ ఉన్నపలంగా పదవులు అడిగితే ఇవ్వరని స్పష్టం చేశారు. "రెండు పదవులు ఉండకూడదనే నిబంధన ఉంది. ఒక పదవికి ఎంపికైతే, మరొకటికి రాజీనామా చేయాలి," అని ఆయన వివరించారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావు ఇటీవలి ఘటనలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారని మహేష్ గౌడ్ విమర్శించారు.

**పార్టీ నియమావళికి అందరూ కట్టుబడి ఉండాలి**

"పార్టీ నియమావళికి అందరూ కట్టుబడి ఉండాలి," అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. జీవన్ రెడ్డి, లక్ష్మణ్ మధ్య గురుశిష్య బంధం గురించి మాట్లాడుతూ, పార్టీ ఆదేశాలకు లోబడి నడవాలని సూచించారు. బీజేపీపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "బీజేపీ ఎప్పుడూ మతం, కులం పేరుతో ఓట్లు దండుకుంటుంది. కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌కు ఏం చేశారు? కేంద్ర మంత్రిగా బండి సంజయ్ చిల్లరగా మాట్లాడారు," అని ఆరోపించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి సరైన సహకారం లభించడం లేదని, మెట్రో ఫేస్ 2 ప్రాజెక్టుకు కిషన్ రెడ్డి అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. అయినప్పటికీ, తమ అభిప్రాయాలను హైకమాండ్‌కు పంపినట్లు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా తన సూచనలు సమర్పించారని తెలిపారు. "రాజకీయాలు ఎన్నికల వరకే. అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలి," అని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం కాంగ్రెస్ సంస్కృతి కాదని, మాగంటి కుటుంబ విషయాలు మీడియా ద్వారానే తెలిసాయని చెప్పారు. ఒక్కో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అధికారులు, మంత్రులు జవాబుదారీగా ఉండాలని ఆయన సూచించారు.


## బీఆర్ఎస్ చరిత్ర ఈ ఉప ఎన్నికతో ముగిసిపోతుంది

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

గత బీఆర్ఎస్ పాలన మొత్తం అవినీతి, విధ్వంసమే

హైదరాబాద్‌ను 'మినీ ఇండియా'గా మార్చడమే సీఎం రేవంత్ లక్ష్యం

**హైదరాబాద్, మహా:** జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరగబోయే ఉపఎన్నికతో బీఆర్ఎస్ కథకు చరమగీతం పాడబోతున్నామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చారిత్రక తీర్పు ఇచ్చి, బీఆర్ఎస్‌ను రాజకీయంగా సమాధి చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైందని ఆరోపించారు. "బీఆర్ఎస్ పాలన అంటేనే అవినీతి, అణచివేత. ఇప్పుడు ఆ పార్టీకి శాశ్వతంగా ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌ను పూర్తిగా తిప్పికొట్టాలి"



అని ఆయన కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరాన్ని ఒక 'మినీ ఇండియా'గా తీర్చిదిద్దేందుకు అద్భుతమైన దార్శనికతతో పనిచేస్తున్నారని తుమ్మల ప్రశంసించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఈ ప్రగతిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి" అని అన్నారు.

## అక్టోబరులో వెల్లువెత్తిన టూవీలర్ అమ్మకాలు

- పండగ సీజన్ డిమాండ్‌తో ఊపందుకున్న అమ్మకాలు
- హీరో, బజాజ్, రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల్లో వృద్ధి
- ఈ ఏడాదిలో అత్యధికంగా 1.85 మిలియన్ యూనిట్ల నమోదు

**హైదరాబాద్, మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0, పండగ సీజన్ డిమాండ్ కలిసి రావడంతో ద్విచక్ర వాహన మార్కెట్ కొత్త ఉత్సాహంతో దూసుకెళుతోంది. అక్టోబరు నెలలో ఏకంగా 18.5 లక్షల (1.85 మిలియన్) వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. ఈ ఏడాదిలో ఒక నెలలో నమోదైన అత్యధిక రిజిస్ట్రేషన్లు ఇవే కావడం విశేషం. వాహన్ పోర్టల్ డేటా ప్రకారం ఈ విషయం వెల్లడైంది. ఇటీవల జీఎస్టీ 2.0 విధానంలో భాగంగా 350cc ఇంజిన్ సామర్థ్యం వరకు ఉన్న మోటార్‌సైకిళ్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి ప్రభుత్వం తగ్గించింది. దీంతో వాహనాల ధరలు గణనీయంగా తగ్గి, కొనుగోలుదారుల్లో ఆసక్తి పెరిగింది. దీనికి తోడు దీపావళి పండగ సీజన్ కావడంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు ఊపందుకున్నాయి. సెప్టెంబరు నెల నుంచే టూవీలర్ మార్కెట్‌లో సానుకూల వాతావరణం కనిపిస్తోంది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబరులో కంపెనీల నుంచి డీలర్లకు సరఫరా అయ్యే వాహనాల (డిస్పాచ్) సంఖ్య 9 శాతం పెరిగి, 2 మిలియన్ల మార్కును దాటింది. దేశంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ సెప్టెంబర్‌లో 5 శాతం వృద్ధితో 6,47,582 యూనిట్లను విక్రయించింది. అదే నెలలో కంపెనీ రిజిస్ట్రేషన్లు 19 శాతం పెరిగి 3,23,230 యూనిట్లకు చేరాయి. ఇక ఇతర ప్రధాన కంపెనీల విషయానికొస్తే, హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా అమ్మకాలు 3 శాతం పెరిగి 5,05,000 యూనిట్లుగా నమోదు కాగా, టీవీఎస్ మోటార్ అమ్మకాలు 12 శాతం వృద్ధితో 4,13,000 యూనిట్లకు చేరాయి. బజాజ్ ఆటో 5 శాతం వృద్ధితో 2,73,000 యూనిట్లు, ఐషర్ మోటార్స్‌కు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు ఏకంగా 43 శాతం వృద్ధితో 1,13,000 యూనిట్లుగా నమోదయ్యాయి. యాక్సిస్ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం, గత నెలలో మొత్తం ఆటోమొబైల్ రంగంలో మిశ్రమ ఫలితాలు కనిపించాయి. టూవీలర్లు, త్రీవీలర్లు, వాణిజ్య వాహనాల అమ్మకాలు బలంగా పెరిగినప్పటికీ, ప్యాసింజర్ కార్ల విక్రయాలు మాత్రం గతేడాదితో పోలిస్తే తగ్గుముఖం పట్టాయి.

## హ్యాట్సాఫ్ పోలీస్..

### డీసీపీ చైతన్యకుమార్ ధైర్య సాహసాలను అభినందిస్తున్నా...

### రౌడీ షీటర్లు, దొంగల పట్ల ఉక్కుపాదం మోపుతాం: డీజీపీ శివధర్ రెడ్డి

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ నడిబొడ్డున తుపాకీ కాల్పుల ఘటనపై డీజీపీ శివధర్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. శనివారం చాదర్‌ఘాట్‌లో పోలీసులపై మొబైల్ స్నాచర్లు కత్తితో దాడికి యత్నం చేశారని తెలిపారు. సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడే వారిని పట్టుకునే క్రమంలో నిందితులు కత్తితో దాడి చేశారని.. డీసీపీ చైతన్య కుమార్, గన్‌మెన్ మూర్తి 750 మీటర్లు వెంబడించి నిందితులను చేజ్ చేశారని తెలిపారు. అందులో భాగంగా నిందితులు కత్తితో దాడి చేశారని చెప్పారు. నిందితుడు సయ్యద్ ఒమర్ అన్సారీపై 22 కేసులు ఉన్నాయని స్పష్టం చేశారు. కలపథర్ పరిధిలో ఒమర్ అన్సారీపై రౌడీ షీట్ ఉందని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో ధైర్యసాహసాలు కనబరిచిన డీసీపీ, గన్‌మెన్ ఆరోగ్య పరిస్థితిని తాను తెలుసుకున్నట్లు తెలిపారు.

**నేడు డిశ్చార్జ్ అయ్యే అవకాశం..**

ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఇద్దరు అధికారులు నేడు డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. పరారీలో ఉన్న వారి కోసం గాలిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నిందితుడు ఒమర్ అన్సారీ బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగిందని.. ఇతని ఆరోగ్య పరిస్థితి కూడా నిలకడగా ఉందని చెప్పారు. డీసీపీ సౌత్ జోన్ నేతృత్వంలో ఈ కేసుతో సంబంధం ఉన్న ఆటో డ్రైవర్, మరొక వ్యక్తిని పట్టుకోవడానికి పోలీస్ బృందాలు పని చేస్తున్నాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. కొన్ని ఆధారాలు కూడా లభించాయన్నారు. ఇటీవల ఒమర్ కదలికలు, అతనికి ఉన్న పరిచాయలపై ఆరా తిస్తున్నామని.. విజబుల్ పోలీసింగ్ కూడా పెంచామని వివరించారు. నగర ప్రజలెవ్వరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని.. పోలీసులు ఎప్పుడూ రక్షణగా ఉంటారని ధైర్యం చెప్పారు. రౌడీ షీటర్ లు, దొంగల పట్ల ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.

## అర్వింద్ చిట్టా త్వరలో బయట పెడతా..

### ఎంపీ పదవికి రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుంది

బీజేపీ ఎంపీ అర్వింద్‌కు కల్వకుంట్ల కవిత కౌంటర్

బీఆర్ఎస్ ఏకపక్షంగా తనను బయటకు పంపిందని ఆవేదన

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

నిజామాబాద్ జిల్లాలోని యంచ గ్రామంలో ముంపు ప్రాంతాలను చూశామని చెప్పుకొచ్చారు కవిత.

**పోడు రైతులకు పట్టాలు ఇవ్వాల్సిందే..**

అన్నదాతలకి ఎకరానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 70 వేల ఎకరాల్లో మొక్కజొన్న రైతులు దగా పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతం మంది రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రాలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి సర్కార్ మరోసారి ఆలోచించాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో అన్నదాతలు ఒక్కో క్వింటాకు రూ.700 నష్టపోయారని వాపోయారు. ధాన్యం తడిసి చెడిపోయిందని తెలిపారు. 'తెలంగాణ వచ్చాక మంచిప్ప ప్రాజెక్ట్ పెద్దగా చేసుకోవాలని ప్రయత్నించాం. కానీ అది చేసుకోలేకపోయాం. రేవంత్ రెడ్డి మాత్రం ఇక్కడకు ప్రచారానికి వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ కట్టను అని చెప్పారు. అలాంటప్పుడు రైతులకు ఈ భూములను పట్టా చేయాలి. ఇవాళ కాకపోతే రేపైనా రైతులకు పట్టా చేయిస్తాం. ప్రాజెక్ట్ కట్టనప్పుడు ఫారెస్ట్ అధికారులు వచ్చి పోడు రైతులను ఇబ్బంది పెట్టవద్దని నేను ప్రభుత్వాన్ని, ఇక్కడి మంత్రులను, జిల్లా కలెక్టర్ ను కోరుతున్నా. అదే విధంగా ఇక్కడి 9 తండాలు, 3 గ్రామ పంచాయితీలకు పట్టాలు వచ్చే అవకాశం ఉంది. వాటిని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. కాళేశ్వరం కట్టబొమని ప్రభుత్వం స్టాండ్ తీసుకున్నప్పుడు ఇక్కడి పోడు రైతులకు పట్టాలు ఇవ్వాల్సిందే. మిగతా పట్టా ల్యాండ్ ల విషయంలో ఫారెస్ట్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దు. చేతికొచ్చిన పంటపై విషం చల్లటమంటే ఎంత దారుణం? ఎంత అన్యాయం ఇది? రైతు ఎంత ఆగమైతడు? రైతులను పంట కోసుకొనివ్వచ్చు కదా? ఇంత నిరంకుశంగా, కర్కషంగా ప్రభుత్వాలు ఉండటం కరెక్ట్ కాదు. ప్రభుత్వాలు ప్రజలను పిల్లల మాదిరిగా చూసుకోవాలి. ఇంత దారుణంగా ఉండటం అన్యాయం. మంచిప్ప చుట్టుపక్కల ఉన్న రైతులను ఫారెస్ట్ వాళ్లు ఇబ్బంది పెట్టకుండా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

మహా పత్రిక
ANN తెలుగు
సోమవారం, హైదరాబాద్ | 27-10-2025
జనరల్ వార్తలు | GENERAL NEWS
WWW.MAHAADAILY.COM


# కుమురం భీమ్ తరతరాలకు స్ఫూర్తి

## 40 ఏళ్లే బతికినా ప్రజలపై చెరగని ముద్ర

- స్వదేశీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వండి
- జీఎస్టీ మార్పు అన్నివర్గాల్లో సంతోషం నింపాయి
- 127వ మన్‌కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ



**ఢిల్లీ, మహా:** తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీమ్‌కు ప్రధాని మోదీ నివాళి అర్పించారు. నిజాం పాలనపై ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. 127వ మన్‌కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. మోదీ జీఎస్టీ సవరణల ప్రస్తావన చేస్తూ, ఇటీవల జరిగిన మార్పులు పండుగ సీజన్‌లో ప్రజలందరికీ ఆర్థిక సంతోషాన్ని తెచ్చాయని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో దేశీయ ఉత్పత్తుల విక్రయాలు గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. అదేవిధంగా, వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని చేసిన పిలుపుకు ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది అని వెల్లడించారు. ఇది ఆరోగ్యానికి, పర్యావరణానికి రెండింటికీ లాభదాయకమని మోదీ పేర్కొన్నారు.

**అంబికాపుర్‌లో గార్బేజ్ కేఫ్ భేష్..**

దేశ ప్రజలకు ఛత్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఛత్ ఉత్సవాన్ని భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటిగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగ వేడుకల్లో పాల్గొని, ఆ ఆధ్యాత్మిక ఆనందాన్ని కుటుంబ సభ్యులు, సమాజంతో పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జీఎస్టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు. 'ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికి సేవలు అందిస్తోంది. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ తినొచ్చు. మీరు కిలో వ్యర్థాలు ఇస్తే.. లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు. అదే అర కిలో ఇస్తే.. అల్పాహారం ఇస్తారు. ఈ కేఫ్‌ను అంబికాపుర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది'' అని ప్రధాని అభినందించారు.

**కుమురం భీమ్‌కు ప్రధాని నివాళి..**

తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీమ్‌కు ప్రధాని మోదీ నివాళి అర్పించారు. నిజాం పాలనపై ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ''భారత్‌ను దోచుకోవడానికి బ్రిటిష్ పాలకులు అన్ని మార్గాలను వాడారు. ఆ సమయంలో హైదరాబాద్ ప్రజల ప్రతిస్పందన వీరోచితంగా ఉంది. బ్రిటిష్ వారు నిజాం పాలనను బలపరిచారు. పేదలు, గిరిజనులపై నాడు జరిగిన వేధింపులు వర్ణనాతీతం. ప్రజల భూములను సీజ్ చేశారు. అలాంటి కష్టకాలంలో 20 ఏళ్ల కుర్రాడు ఆ అన్యాయాలకు ఎదురొడ్డి నిలబడ్డాడు. అతడి పేరు చెప్పబోయే ముందు.. ఆ కుర్రాడి వీరత్వం గురించి తెలుసుకోండి. నాటి రోజుల్లో నిజాంపై ఒక్కమాట మాట్లాడటం కూడా నేరమే. కానీ, ఆ కుర్రాడు నిజాం అధికారి సిద్ధిఖీని బహిరంగంగానే సవాల్ చేశాడు. అతడిని మట్టుబెట్టాడు. అరెస్టును తప్పించుకొన్నాడు. అక్కడి నుంచి అతడు అస్సాం చేరుకొన్నాడు. ఆ యువ వీరుడి పేరు కుమురం భీం. ఆయన జయంతిని అక్టోబర్ 22న నిర్వహించారు. కేవలం 40 ఏళ్లే బతికినా.. ప్రజలపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు చాలా కాలంపాటు సవాలుగా నిలిచారు. 1940లో నిజాం సైనికులు ఆయన్ను హత్య చేశారు. ఆయన గురించి తెలుసుకునేందుకు యువత వీలైనంత ప్రయత్నించాలని కోరుతున్నాను'' అని మోదీ అన్నారు.

# హరీశ్ రావు.. పనికి రాని మాటలొద్దు

- ఎవరి చెంప చెల్లు మంటదో.. ఎవరి గూబ గుయ్ మంటదో 11న చూద్దాం
- కేసీఆర్ లక్ష ఇండ్లు ఎక్కడ కట్టాడో చూపించాలి
- హరీశ్ రావుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్

**హైదరాబాద్, మహా:** మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. హరీశ్ రావు.. ఎవరి చెంప చెల్లు మంటదో, ఎవరి గూబ గుయ్ మంటదో నవంబర్ 11న తెలుస్తుందని అన్నారు. కేసీఆర్ హైదరాబాద్‌లో లక్ష ఇండ్లు కట్టించారని, రేవంత్ రెడ్డి లక్ష ఇండ్లు కూల్చినట్లు ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ లక్ష ఇండ్లు ఎక్కడ కట్టాడో చూపించాలని సవాల్ విసిరారు. ఆ లక్ష మంది రోడ్డుపైకి వచ్చి చెప్పాలన్నారు. వర్షాకాలంలో హైదరాబాద్ ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో చూస్తున్నారన్నారు. హైదరాబాద్‌ను న్యూయార్క్ చేస్తా, విశ్వనగరం చేస్తానని చెప్పి మునిగిపోయే నగరంగా మార్చారని ఫైర్ అయ్యారు. నగరం వరదలో మునిగిపోతుంటే చెరువులో కట్టిన ఇళ్లను హైడ్రా కూల్చివేసిందని, నాలాలపైన ఆక్రమణలను తొలగించారని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిబంధనలకు విరుద్ధంగా చెరువుల పక్కన ఇళ్లు కడితే కొనడానికి ఎవరూ సిద్ధంగా లేరని, దీనికి కారణం సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. ఉప ఎన్నికలు వచ్చాయని హరీశ్ రావు వేదికలపైన పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని, హుజూరాబాద్‌లో డబ్బులు పంచి గెలిచినట్లు జూబ్లీహిల్స్‌లో కూడా గెలవాలని ప్రయత్నం చేశారని ఆరోపించారు. నవీన్ యాదవ్ నామినేషన్‌తోనే కాంగ్రెస్ విజయం ఖాయమని తేలిపోవడంతో కేటీఆర్, హరీశ్ రావు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ డెవలప్మెంట్ మీద కాకుండా సెంటిమెంట్ మీద ఓట్లు తెచ్చుకోవాలని ప్రయత్నం చేస్తోందన్నారు. నవీన్ యాదవ్, కాంగ్రెస్ ప్రచారం అంతుచిక్కక బీఆర్ఎస్ నాయకులు గందరగోళంలో ఉన్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడారు.. పార్లమెంటు ఎన్నికల్లో గుండా సున్నా వచ్చింది.. కంటోన్మెంట్ ఉప ఎన్నిక చిత్తయ్యారు.. అని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందన్న భయంలో ఉన్నారని, మీ పార్టీ జెండా కట్టే వాళ్లు కూడా ఉండరనే నువ్వు, నీ బామ్మర్ది నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.




# రొమ్ము క్యాన్సర్ సమాజాన్ని పట్టిపీడిస్తోంది

## గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన క్యాంపులు నిర్వహించాలి
## బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన సదస్సులో మాట్లాడిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన సదస్సు ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభతో పాటు పెద్ద సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది, సామాన్య ప్రజలు పాల్గొన్నారు. సదస్సులో మంత్రి సీతక్క మాట్లాడుతూ "రొమ్ము క్యాన్సర్ సమాజాన్ని పట్టిపీడిస్తోంది. కానీ దాన్ని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నివారించడం చాలా సులభం. ప్రస్తుతం అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్ రాగానే జీవితం ముగిసిందనే భయాలు అవసరం లేదు. క్యాన్సర్ పేషెంట్లకు వైద్యులు విశ్వాసం కల్పిస్తే, దానిని జయించడం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. "క్యాన్సర్‌పై ప్రజలకు మరింత అవగాహన కల్పించడం అత్యవసరం. వైద్యులు ఇలాంటి కార్యక్రమాల్లో ముందుండాలి. యశోద ఆసుపత్రి ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమైన విషయం. కేవలం పట్టణాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన క్యాంపులు నిర్వహించాలి. అప్పుడే వైద్య వృత్తి సార్ధకమవుతుంది. తెలంగాణ ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖల ద్వారా గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తోంది. ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయించడం ద్వారా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రభుత్వ అవగాహన కార్యక్రమాలకు వైద్యులు తోడ్పాటు అందించాలి" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన నటి డా. శ్రీలీల, యశోద హాస్పిటల్ డైరెక్టర్ ఫాల్గుణ గోరుకంటి, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డా. లింగయ్య, అంకాలజీ విభాగం అధిపతి డా. రాజేష్, ఇతర వైద్య ప్రముఖులు పాల్గొన్నారు.

# గీజర్ మృత్యువాయువు

## అక్కాచెల్లెళ్ల బలి
## మైసూరు జిల్లాలో దుర్ఘటన



**మైసూరు:** వేడినీళ్ల కోసం అమర్చుకున్న గ్యాస్ గీజర్ మృత్యుపాశాలుగా మారుతున్నాయి. తరచూ ఎక్కడో ఓ చోట ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గీజర్ నుంచి గ్యాస్ లీకై అక్కాచెల్లెళ్లిద్దరూ ఊపిరాడక మరణించిన దారుణ ఘటన జిల్లాలోని పిరియాపట్టణ తాలూకాలో జరిగింది. మృతులను పిరియాపట్టణలోని బెట్టదపుర నివాసులైన అల్తాఫ్ పాషా రెండో కుమార్తె గుల్బమ్ తాజ్ (23), నాలుగో కుమార్తె సిమ్రాన్ (21)గా గుర్తించారు. వివరాలు.. పిరియాపట్టణలోని జోనిగేరి వీధిలో అల్తాఫ్ పాషా కుటుంబం కొత్తగా బాడుగ ఇంటిలోకి చేరి ప్రార్థనలు చేసి పిండివంటలు చేసుకున్నారు.

**ఆస్పత్రికి తీసుకెళ్లేటప్పటికి..**


రాత్రి సుమారు 7 గంటల సమయంలో అక్కాచెల్లెళ్లిద్దరూ స్నానానికి వెళ్లారు. ఈ సమయంలో స్నానాల గదిలోని గ్యాస్ గీజర్‌ను ఆన్ చేయగానే దాని నుంచి విషపూరిత గ్యాస్ లీకైంది. కొంతసేపటికి ఊపిరాడక ఇద్దరూ స్పృహ తప్పి పడిపోయారు. ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో గది తలుపులు తెరిచి చూడగా కుప్పకూలిపోయి ఉన్నారు. వెంటనే వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. కాగా అల్తాఫ్ పాషాకు నలుగురు కుమార్తెలు సంతానం ఉండగా, వారిలో ఇద్దరికి వివాహాలయ్యాయి. గుల్బమ్ తాజ్‌కు ఇటీవల నిశ్చితార్థమైంది. ఘటన సమయంలో కాబోయే భర్త కుటుంబం వారి ఇంటిలోనే ఉంది. ఈ ఘోరంతో కుటుంబీకులు తీవ్రంగా విలపించారు.




# దేశ వ్యాప్త ఎస్ఐఆర్‌కు సీఈసీ సన్నద్ధం..

## రేపు కీలక మీడియా సమావేశం

**ఢిల్లీ:** ఇప్పటికే బిహార్ రాష్ట్రంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యక సమగ్ర సవరణSIRను దేశ వ్యాప్తంగా నిర్వహించేందుకు చీఫ్ ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతుంది.. దీనిలో రేపు (సోమవారం, అక్టోబర్ 27వ తేదీ) రాష్ట్రాల 'SIR' నిర్వహణ తేదీలను ప్రకటించే అవకాశాలు కనబుడుతున్నాయి. సుమారు 10 నుంచి 15 రాష్ట్రాలకు సర్ నిర్వహించే తదీలను ఖరారు చేయనుంది. ఇందులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే పలు రాష్ట్రాలు కూడా ఉండనున్నాయి. ఈ మేరకు సీఈసీ రేపు కీలక మీడియా సమావేశంలో 'సర్' నిర్వహణ రాష్ట్రాలను ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రేపు మీడియా సమావేశానికి సీఈసీ ఆహ్వారం పంపిన దరిమిలా 'సర్'పై కీలక ప్రకటన చేసే అవకాశం ఉండవచ్చు. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న లేదా జరగబోయే రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను ఇప్పుడే ప్రారంభించవద్దని నిర్ణయించింది. ఎందుకంటే ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది స్థానిక సంస్థల ఎన్నికల్లోనే తలమునకలై ఉంటారు కనుక వాటికి జోలికి వెళ్లకుండా మిగతా రాష్ట్రాల్లో సర్‌ను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.




# సల్మాన్‌పై పాక్ ఉగ్ర ముద్ర

## బలూచిస్తాన్‌ను దేశమంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం

**న్యూఢిల్లీ:** బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను పాకిస్తాన్ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇటీవల సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన కార్యక్రమంలో సల్మాన్ ఖాన్ బలూచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా ప్రస్తావించిన దగ్గర్నుంచి ఆ దేశం తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఈ నేపథ్యంలో ఆయన్ను ఉగ్రవాదిగా పేర్కొంటూ ఆదివారం ఒక ఉత్తర్వు విడుదల చేసింది.

ఉగ్రవాద వ్యతిరేక చట్టం-1997లోని నాలుగో షెడ్యూల్ ప్రకారం ఉగ్రవాదంతో సంబంధాలున్నట్లుగా అనుమానం ఉన్న వ్యక్తులను ఉగ్రవాదులుగా పేర్కొనవచ్చు. ఈ చట్టం ప్రకారం సల్మాన్‌ను పాక్ ఉగ్రవాదిగా పేర్కొంది. ఈ మేరకు అక్టోబర్ 16వ తేదీన బలూచిస్తాన్ ప్రభుత్వ హోం శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌ను తాజాగా పాక్ ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆయన్ను స్వతంత్ర బలూచిస్తాన్ దోహదకారి (ఆజాద్ బలూస్తాన్ ఫెసిలిటేటర్)గా అందులో పేర్కొంది. దీని ప్రకారం ఆయనపై నిఘా, కదలికలపై నియంత్రణ. చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. మధ్యప్రాచ్యం భారతీయ సినిమాకు పెరుగుతున్న ఆదరణపై చర్చించేందుకు జోయ్ ఫోరం-2025 అక్టోబర్ 17న రియాద్‌లో ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

బాలీవుడ్ ఖాన్ త్రయం సల్మాన్, షారూక్, అమిర్ ఖాన్ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడారు. 'హిందీ సినిమాను సౌదీ అరేబియాలో విడుదల చేస్తే సూపర్ హిట్టవడం ఖాయం. తమిళం, తెలుగు, మలయాళ సినిమాలతో ఇక్కడ కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుంది. బలూచిస్తాన్, అఫ్గానిస్తాన్, పాకిస్తాన్.. ఇంకా ఈ ప్రాంతంలోని చాలా దేశాల వారు ఇక్కడ పని చేస్తున్నారు'అంటూ చేసిన ప్రసంగం సామాజిక మాధ్యమాల్లోనూ వైరల్‌గా మారింది.

# ప్రయాణికులకు విజ్ఞప్తి.. రైల్వే స్టేషన్ పేరు మారింది

**ఔరంగాబాద్:** భారతీయ రైల్వే మరో రైల్వే స్టేషన్ పేరును మార్చింది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ పేరును ఛత్రపతి శంభాజీనగర్ స్టేషన్‌గా మారుస్తూ సెంట్రల్ రైల్వే నిర్ణయం తీసుకుంది. ఔరంగాబాద్ నగరం పేరును మార్చిన మూడేళ్ల తరువాత సెంట్రల్ రైల్వే.. ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ పేరును అధికారికంగా 'ఛత్రపతి శంభాజీనగర్ రైల్వే స్టేషన్'గా మార్చింది. ఈ కొత్త స్టేషన్‌కు కోడ్ 'సీపీఎస్ఎన్' అని సెంట్రల్ రైల్వే ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ఛత్రపతి శంభాజీనగర్ రైల్వే స్టేషన్ దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్ కిందకు వస్తుంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వం ఇటీవల ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ పేరును మార్చడానికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2023లో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని నాటి ప్రభుత్వం ఔరంగాబాద్ నగరం పేరును అధికారికంగా ఛత్రపతి శంభాజీనగర్‌గా మార్చింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడైన ఛత్రపతి శంభాజీ మహారాజ్‌కు నివాళిగా నగరం పేరును మార్చారు.

రైల్వే అధికారులు ప్రభుత్వ తాజా ఉత్తర్వులను అనుసరించి, స్టేషన్ పేరును మార్చడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా ఈ పేరు మార్పు ప్రక్రియను పూర్తిచేశారు. ఔరంగాబాద్ రైల్వే స్టేషన్‌ను 1900లో హైదరాబాద్ ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనా కాలంలో నిర్మించారు. ఛత్రపతి శంభాజీనగర్ పర్యాటక కేంద్రంగా పేరొందుతోంది. ఈ ప్రాంతంలోనే అజంతా గుహలు, ఎల్లోరా గుహలతో పాటు పలు చారిత్రక కట్టడాలున్నాయి.

# 20 నెలల్లో నం.వన్

## తేజస్వి యాదవ్

**పట్నా:** నవంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ వేడి మరింతగా రాజుకుంటోంది. అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ)ప్రతిపక్ష మహాఘట్‌బంధన్.. రెండూ కూడా పరస్పరం తీవ్ర విమర్శలు చేసుకుంటున్నాయి. అదే సమయంలో ప్రజలకు హామీలను కూడా గుప్పిస్తున్నాయి. తాజాగా పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కేవలం 20 నెలల్లో బీహార్‌ను నంబర్ వన్ చేస్తామని పేర్కొన్నారు. మహా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'మా ప్రచారం ప్రారంభమైంది. బీహార్ మార్పు కోసం ఆసక్తిగా వేచి చూస్తోంది. మేము ఎక్కడికి వెళ్లినా, అన్ని కులాలు, మతాల ప్రజలు మాకు మద్దతు పలికేందుకు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారు. దానిని మార్చాలనుకుంటున్నారు. ఈ ప్రభుత్వంలో అవినీతి, నేరాలు విపరీతంగా పెరిగిపోయాయి. బీహార్ ప్రజల నుండి మేము 20 నెలలు కోరుకుంటున్నాం. ఈ కాలంలో బీహార్‌ను నంబర్ వన్‌గా మార్చడానికి మేము కృషి చేస్తాం' అని అన్నారు. ఈ సమావేశంలో తేజస్వి యాదవ్ పలు ప్రధాన ప్రకటనలు కూడా చేశారు. మూడు అంచెలుగా పంచాయతీ ప్రతినిధులు, గ్రామ ప్రతినిధుల గౌరవ వేతనాన్ని రెట్టింపు చేస్తామని హామీనిచ్చారు. వారికి పెన్షన్లు అందించాలని కూడా నిర్ణయించామన్నారు. వారికి రూ. 50 లక్షల బీమా అందజేయనున్నామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పంపిణీదారుల గౌరవ వేతనాన్ని నిర్ధారించడానికి కృషి చేస్తామని, క్వింటాలుకు మార్జిన్ మనీ పెంచుతామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ కింద ఉన్నవారికి కారుణ్య ఉపాధికి వర్తించే వయోపరిమితి కూడా పెంచుతామన్నారు. కుమ్మరి, కమ్మరి వడ్రంగి తదితర స్వయం ఉపాధి పనుల కోసం ఐదేళ్ల వ్యవధితో వడ్డీ లేని విధంగా రూ. 5 లక్షల రుణం అందిస్తామని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. 243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీకి నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న నిర్వహించనున్నారు.

# ఇది సంస్థాగత హత్య..

## మహారాష్ట్ర ఘటనపై రాహుల్ విమర్శలు

**సతారా:** మహారాష్ట్రలోని సతారాలో వైద్యురాలి ఆత్మహత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. దీనిని 'సంస్థాగత' హత్యగా ఆయన అభివర్ణించారు. ఈ ఘటన దరిమిలా న్యాయం కోసం పోరాడుతున్న బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని ఆయన ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించి వెలువడిన కొన్ని నివేదికలను గుర్తుచేస్తూ, రాహుల్ గాంధీ 'బీజేపీతో సంబంధం కలిగిన కొందరు ప్రముఖులు.. బాధిత వైద్యురాలిని అవినీతి ఊబిలోనికి నెట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ఘటన నాగరిక సమాజపు మనస్సాక్షిని కదిలించే విషాదమని ఆయన అన్నారు. తన వైద్యంతో ఇతరుల రోగాలను తగ్గించాలని ఆశపడిన వైద్యురాలు.. అవినీతి వ్యవస్థలో కూరుకుపోయిన నేరస్థుల వేధింపులకు గురయ్యిందని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరస్తుల నుండి ప్రజలను రక్షించే బాధ్యత కలిగిన అధికారులే.. అమాయక మహిళపై అత్యంత దారుణానికి పాల్పడ్డారని రాహుల్ పేర్కొన్నారు. ఇది ఆత్మహత్య కాదు.. ఒక సంస్థాగత హత్య అంటూ రాహుల్ తన 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. అధికారం నేరస్థులకు కవచంగా



మారినప్పుడు, ఎవరి నుండి న్యాయం ఆశించగలం? డాక్టర్ మరణం.. బీజేపీ ప్రభుత్వ అమానవీయ కోణాన్ని బహిర్గతం చేస్తున్నది. న్యాయం కోసం చేస్తున్న ఈ పోరాటంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం. భారతదేశంలోని ప్రతి ఆడబిడ్డ భయపడనవసరం లేదు. వారికి అండగా ఉంటూ, వారి తరపున మేము న్యాయం పోరాటం చేస్తాం అని రాహుల్ పేర్కొన్నారు. గురువారం రాత్రి సతారాలోని ఒక హోటల్ గదిలో ఒక మహిళా డాక్టర్ ఉరి వేసుకున్నారు. ఆమె స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్టు ప్రాతిపదికన వైద్యాధికారిగా పనిచేస్తున్నారు. ఫల్తాన్ సిటీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ బదానే తనపై నాలుగుసార్లు అత్యాచారం చేశాడని, ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్ వేధింపులకు గురి చేశాడని ఆమె సూసైడ్ లేఖలో రాశారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అమ్మని విడిచి ఉండలేక.. 15వ అంతస్తు నుంచి దూకి..

**ఫరీదాబాద్:** హర్యానాలోని గ్రేటర్ ఫరీదాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. తల్లి తమతో పాటు ఉండకూడదని భార్య, అత్తామామలు, బావమరుదులు వేధిస్తుండటంతో తీవ్రంగా కలత చెందిన ఒక యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుని మామ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు చెందిన కుమార్ గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో రేడియోథెరపిస్ట్‌గా పనిచేస్తున్నాడు. అతనికి తొమ్మిదేళ్ల క్రితం నేహా రావత్‌తో వివాహం జరిగింది. వారికి ఆరేళ్ల కుమార్తె ఉంది. ఈ దంపతులు గతంలో నోయిడాలో ఉండేవారు. అక్కడ నేహా ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండేది.. మృతుడి మామ ప్రకాష్ సింగ్ దాఖలు చేసిన ఫిర్యాదు ప్రకారం.. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుండటంతో వారు కుమార్తెను చూసుకోలేకపోయారు. ఈ నేపథ్యంలో యోగేష్ తన తల్లిని తమతో పాటు ఉండేలా చూసుకోవాలని అనుకున్నాడు. అయితే నేహా ఇందుకు అంగీకరించలేదు. ఆరు నెలల క్రితం యోగేష్ తన కుమార్తెతో సహా గ్రేటర్ ఫరీదాబాద్‌లోని సెక్టార్ 87లోని పెర్ల్ సొసైటీకి మారాడు. అయితే నేహా.. నోయిడా నుండి యోగేష్‌తో పాటు ఇక్కడికి రాలేదు. దీంతో యోగేష్ తమ కుమార్తెను చూసుకునేందుకు తన తల్లిని తీసుకువచ్చాడు.




ఇంతలో నేహా తన యోగేష్‌తో పాటు ఉండేందుకు పెర్ల్ సొసైటీ అపార్ట్‌మెంట్‌కు వచ్చింది. తరువాత యోగేష్ తల్లి తమతో ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. నేహా తల్లిదండ్రులు, సోదరులు ఆశిష్‌రావత్, అమిత్ రావత్ కూడా ఈ విషయమై యోగేష్‌తో గొడవ పడ్డారు. దీంతో యోగేష్ తీవ్రంగా కలత చెందాడు. గురువారం, యోగేష్ తన భార్య నేహాను గ్వాలియర్‌లోని తమ ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి వస్తూ, నేహాను నోయిడాలో దింపి, ఒంటరిగా తమ అపార్ట్‌మెంట్‌కు తిరిగి వచ్చాడు. శుక్రవారం రాత్రి పెర్ల్ సొసైటీలోని 15వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని అతని మామ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మృతుని భార్య నేహా రావత్, అత్త శాంతి రావత్, మామ వీర్ సింగ్ రావత్, నేహా సోదరులు ఆశిష్, అమిత్ రావత్‌లపై కేసు నమోదు చేశామని భూపాని పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సంగ్రామ్ దహియా మీడియాకు తెలిపారు.

# మరలిరారా! మనభూమికి

పరిమళపుష్పాలు నేలపాలవకుండా
ప్రతిహతపక్షులు గాలిదెబ్బలకు గాయపడకుండా
ఏటి ఒరవడికి ఎదురీదిన ఎరచేపలు కదా

తూరుపు కనుమలలో పురుడు పోసుకొని
పడమటి కొండలదాకా పాకులాడిన జీవితాలు
వండివార్చిన షడ్రసోపేత విందులు కాదు కదా

నీడలా వెన్నాడిన నిర్బంధాలను ధిక్కరించి
నిబద్ధతతో నిలువరించి నిలిచిన సాహసాలు
చకోరశిశువులకు వెన్నెలజున్నును జుర్రించాలని

చిమ్మ చీకటిని చీల్చిచెండాడిన ఆరాటాలు
స్వేచ్ఛాముమ్వల సవ్వడిని చెవులపిల్లులకు
సంగీతంలా వినిపించాలని గజ్జెకట్టి ఆడిన గాంధర్వాలు
వాయనంగా అందిపుచ్చుకునే వారసపీఠాలుకాదు కదా

అశేష పీడిత ప్రజానీక సంక్షేమానికై
ప్రగతినిరోధక భూమికల్ని పాతరెయ్యాలని

మానవతాసంబంధాలను మనిషి మనిషిలో
మనసారా స్పృశింపజెయ్యాలనే ఆశయాలు
దంచిపోసిన ధాన్యపు రాశులు కాదు కదా

తూగుటుయ్యాలలను తుంగపోచల్లా తృణీకరించి
మృష్టాన్నభోజనాలను ముష్టిసమానంగా భావించి
కరకు లాఠీ దెబ్బలను కడదాకా భరించి

తుచ్ఛ తూటాగాయాలకు తూతూ మంత్రాల కట్లుకట్టి
పాలుతాగే పసిబిడ్డలను పరాయిచంకలకు అప్పగించే స్థైర్యాలు
అందంగా అలంకరించబడే పూలపాన్పులకోసం కాదు కదా

అవిశ్రాంత పోరాటాల్లో అలుపెరుగని సైనికులై
అదిమిన కొద్దీ ఎదిగిన ఆకుపచ్చ చిగురులై
కోసినకొద్దీ పూసి మెరిసిన మంకెనపూవులై
మరుభూమిలో శయనిస్తున్న మహాత్ములారా
మా విన్నపాల్ని మన్నించి మనభూమికి మరలిరారా

**- కలిపె రాజ్ కుమార్, 81251 44729**

---

# ప్రపంచం ఒక నాటకవేదిక

ఈ ప్రపంచ మంతా ఒక నాటకవేదిక,
స్త్రీ,పురుష లందరూ దానిపై నటులు మాత్రమే,
వారి ప్రవేశ,నిష్క్రమణలూ నిర్దేశితమై ఉంటాయి,
ఒక మనిషితన కాలంలో పాత్రను పలుభాగాలుగ
నటిస్తుంటాడు!
అతడి నాటకాంకాలు ఏడు,ఏడు వయస్సులవై
ఉంటాయి;
*తొట్టతొలుతది శిశుదశ,
తనను ఎత్తుకున్న దాది భుజాలపై కెవ్వుమంటూ
కక్కుకుంటుంటాడు!
*తరువాతపుస్తకాల సంచీ తగిలించుకుని
ఏడుస్తూ పాఠశాల కెళ్ళే బాలుడు,
ఉదయప్రకాశవదనాన పాఠశాలకు అయిష్టంగా
నత్తవలె మెల్లగా కదలుతుంటాడు!
*తరువాతప్రేమికుడు,
ప్రేయసి కనుబొమ్మను చిన్నగ కదిలించడం కోసం
ప్రగాఢప్రేమతో ఆరాటపడుతూ,
ప్రణయవిషాదమనోభావగీతకావ్యాలు రచిస్తూ
వేడికొలిమి వలే నిట్టూరుస్తుంటాడు!

*తరువాతసైనికుడు,
అసాధారణ ప్రమాణాలను పుష్కలంగా చేస్తూ
చిరుతపులి వలే గడ్డం కలవాడై,
స్వీయగౌరవం పట్ల ఇతరు లసూయపడేంతగా
అమితవిపరీతకాంక్షాపరుడై,
ఆకస్మికంగా, అతివేగంగా కలహాలు పెట్టుకునే
వాడై,
ఫిరంగినోట తల పెట్టి కూడా
బుద్బుదప్రాయప్రతిష్ఠ కోసం అన్వేషిస్తుంటాడు!
*తరువాతన్యాయవివాదతీర్పరి,
కొవ్వుకోసమే పరిపోషించిన మగకోళ్ళను తినీతినీ
చక్కగా గుండ్రంగా కొలతవేసి పెంచుకున్న
బానకడుపుతో,
తీవ్రవీక్షణాలతో,అందంగా కత్తిరించుకున్న
గడ్డంతో
మధ్యవయస్కుడిగా,సంఘంలో హోదాగల వ్యక్తిగా
విజ్ఞానయుత పలుసామెతలతో,ఆధునికమైన
ఎన్నెన్నో ఉదాహరణలతో
సలహా లిస్తూ,తోచిన తీర్పులు చెబుతూ
అట్లా తన వంతు పాత్రను పోషిస్తుంటాడు!

*ఆరవ అంకంలోనిదశలోమనిషి సన్నబడిపోయి,
తెగిన చెప్పులూ,జారే చినిగిన లాగు వేసుకునే
దురవస్థకు బదిలీ అవుతాడు;
అతడి కాలిఎముకలు కుంచించుకుపోయి,
అతడి పూర్వయౌవనం నాటి గొట్టం పాంటు
ఇప్పుడు అతివిశాలమైపోయి అతడి కోసం
ఒక ప్రపంచాన్నే భద్రపరచినట్లుగా ఉంటుంది;
అతడి దృఢమైన పురుషగంభీరస్వరగళం
మళ్ళీ బాల్యదశలోకి వెళ్ళిపోయి,అరుపే మిగిలీ,
అది మూడు విధాలుగా క్రమక్రమంగా
ఉచ్ఛస్థాయీ, వణికే స్థాయీ,కీచుస్థాయిల్లోకీ
వెళ్ళిపోతుంది,
ఆ గళధ్వనిలో ఈలలు వినిపిస్తుంటాయి!

*ఏడవ అంకంఇదే అందరికీ చివరి సీను(దృశ్యం),
పళ్ళు లేనట్టి,కళ్ళూ లేనట్టి,రుచీపచీ లేనట్టి,
ఏదీ లేనట్టి రెండవ శిశుదశ ఇది;
మరుపు మాత్రమే ఉన్నట్టి దశ ఇది;
దీనితో వింతైన సంఘటనలతో కూడిఉండే
ప్రతిమనిషీ జీవితచరిత్రా ముగిసిపోతుంది!!!

**(మనుషు లందరి జీవితాలను సాధారణీకరించి విలియమ్ షేక్స్పియర్ రాసిన కవిత ఇది.తాను రచించిన "As You Like it" నాటకంలోని Jaques పాత్రతో ఈ సంభాషణావశాద్రూపకవితగ పలికించినాడు)**

**ఆంగ్లమూలం:**
**షేక్స్పియర్ (1564-1616)**
**స్వేచ్ఛాకవితానువాదం:**
**రఘువర్మ, 9290093933**

---

## సాహిత్య అకాడమీ -1973, జ్ఞానపీఠ్ -2019 అవార్డుల గ్రహీత

# మొట్టమొదటి కమ్యూనిస్ట్ లేఖనం ఋగ్వేదం



"నాకు ఆరేళ్ళ వయసు ఉన్నప్పుడు నంబూద్రీల సంప్రదాయం ప్రకారం నేను వేదాలను చదువు కున్నాను . ఋగ్వేదం నేర్చుకునేటప్పుడు చాలా సార్లు " సమ్మానం" అనే పదాన్ని పదే పదే వల్లెవేయ వలసి వచ్చేది . ఈ సమ్మానం అనే పదం పట్ల నాకు మోహం, ప్రేమ పెరిగిపోయాయి . ఈ ఋగ్వేదానికి వ ళ్ళతోల్ చేసిన మలయాళం అనువాదం చదివాను . ఈ అనువాదం లో సామ్యవాదానికి ఉన్న అనేక వ్యాఖ్యానాలు నాకు కనిపించాయి . నా పన్నెండవ సంవత్సరం వరకు నేను ఋగ్వేదం నేర్చుకున్నాను . ఋగ్వేదమే నేను సామ్యవాదం వైపు మొగ్గేలా చేసింది . తరువాత "సోషలిజం ఎందుకు ?"అన్న ఈ ఎమ్ యెస్ పుస్తకము , "సోవియట్ నాడు "అనే సి అచ్యుతమీనన్ పుస్తకము , మాతృభూమి లో వచ్చిన వెన్డేల్ విల్కీ "వన్ వరల్డ్ "అనువాదం చదివాకా జీవితం పట్ల నేనొక దృక్పథాన్ని ఏర్పరచుకున్నాను . సామ్యవాదం అప్పటి చారిత్రక అవసరం అని నాకు అర్థం అయింది . ఆ అవసరం నన్ను కారల్ మార్క్స్ వైపు నడిపింది . మార్క్స్ లో నేను మానవజాతి అనుభవిస్తున్న దుఃఖ విమోచకుడినిచూసాను . కానీ ఋగ్వేదాన్ని "సంపద సూక్తం " సమ్మాన్ లేదా సమానత్వం అనే భావనను బోధించిన , వ్యాఖ్యానించిన మొట్ట మొదటి కమ్యూనిస్ట్ లేఖనం గా నేను భావిస్తాను "

ఇది 2019 వ సంవత్సరానికి గాను జ్ఞానపీఠ్ పురస్కారం పొందిన అక్కింతం అచ్యుతన్ నంబూద్రి ఒక ఇంటర్వ్యూ లో మనసువిప్పి చెప్పిన మాటలు . వేదం తో మొదలయి మార్క్సిజం మీదుగా గాంధీ తత్వచింతన వరకు చేరుకున్న అక్కింతం మేధో ప్రయాణం మలయాళ సాహిత్య రంగం మీద ఎన్ని సంచలనాలు సృష్టించాలో అన్ని సంచలనాలు సృష్టించింది . మలయాళ సాహిత్యం లో ఆధునికతను ప్రవేశపెట్టిన మొదటి తరం సాహిత్య కృషీ వలుడు ఆయన .

అనుకంప లో తడిసి ముద్ద అయి నానిన
ఒక కన్నీటి బొట్టును ఇతరుల కోసం రాల్చినప్పుడు
కొన్ని వేల విశ్వాలు నా హృదయం లో ఉదయిస్తాయి

నా పెదవుల మీద ప్రేమతో తడిసి వెచ్చనైన
ఒక చిరునవ్వు ఇతరులకోసం అలవోకగా విరిసి నప్పుడు
నా హృదయం స్వచ్ఛ సుందరమైన వెన్నెలతో నిండి పోతుంది

ఈ దివ్యమైన , ఘనమైన జ్ఞాన ప్రవాహం
ఈ జ్ఞానం గురించి మళ్ళీ , మళ్ళీ చేసే ఆలోచన
ఏ రోజైతే నన్ను తిరస్కరించి మేధను ముక్కలు చేస్తుందో ఆ రోజు నేను విలపిస్తాను

ఈ కవిత్వ వాక్యాలు "ది ఎపిక్ ఆఫ్ ట్వేన్టీయత్ సెంచరీ "( ఇరుపతమ్ నూట్టండితే ఇతిహాసం ) అనే ఖండ కావ్యం లో అక్కింతం ఎంతో ప్రేమతో , బాధ్యత తో రాసుకున్న వాక్యాలు . ఈ వాక్యాలు తన జీవన తత్వాన్ని సాహిత్య దృక్పథాన్ని వివరించే వాక్యలుగా ఎవరైనా భావిస్తే అందులో ఇసుమంతైనా అతివ్యాప్తి , అవ్యాప్తి దోషం ఉండదు .

మనిషి ఏంతో కాలము మనిషిలా ఉండడు . స్వార్థం పెరిగి అమానుషంగా తయారు అవుతాడు . పంచుకునే స్వభావం తగ్గి పోయి పెంచుకునే, ఉంచుకునే భావనలలోకి జారుకుంటాడు . కోరికలు ఎక్కువైన కొద్దీ ధర్మానికి దూరంగా జరుగుతాడు . హృదయం లోనుండి దయ , జాలి ఎగిరి పోతాయి . తనకంటే అధికుడు లేడు అనుకుంటాడు

శలభాలు వంటవాడి
పొయ్యి లో పడి మాడి పోతాయి
మరునాడు రోడ్డు మీద శవాలుగా మిగులుతాయి

మనిషికి రెండే రెండు అవకాశాలు వున్నాయి . ఒకటి స్వర్గం . మరొకటి నరకం . స్వార్థం మూర్తీభవించిన వాళ్ళు తమకు తాముగా నరకాన్ని కౌగలించుకుంటారు .. తనతరువాతి తరాలకు అక్కింతం ఒకటే మాట చెప్తున్నాడు

Unni, light is sorrow
Darkness is comforting

"ప్రేమ " ఈ ఆధునిక సంక్షుభిత సమాజానికి కావలసిన చిట్టచివరి , ఏకైక వనరు అని ఒక తెలుగు కవి అన్నట్టుగానే అక్కింతం సమస్త సాహిత్యమూ ఈ విశాల విశ్వం లో ప్రేమ భావనను వికసింపచేయడానికి చేసిన ప్రయత్న సారాంశమే . అక్కింతం దృష్టిలో ప్రేమ కు స్త్రీ, పురుషులు , మానవులు మాత్రమే అర్హులు కారు . ఈ సృష్టి లో అస్తిత్వం ఉన్న ప్రతి సూక్ష్మ , స్థూల జీవీ అర్హమైనదే . కేవలం ప్రేమ వలన మాత్రమే ఈ సృష్టి చక్రం ఆగకుండా తిరుగుతున్నది .

అందుకే తన కవిత్వాన్ని తానె విశ్లేషించుకునే సందర్భం లో అక్కింతం
" Happiness is merely a process of erasing sadness. There is only one remedy for pain and sadness and the remedy is LOVE " అన్ని గాయాల నుండి , దుఃఖాల నుండి మనిషికి విముక్తి కలిగించే ఏకైక రెమెడీ ప్రేమేనట .

ప్రేమ , సెక్స్, పేరెంట్ హుడ్ ఇలా ప్రతి అంశమూ అక్కింతం కవిత్వం లో ఒక ఉత్సవం లా కనిపిస్తుంది . సాంప్రదాయకంగా వచ్చిన సంస్కృత భాషా సాంగత్యం , మలయాళ జానపదం కలగలసి అక్కింతం కవిత్వానికి ఒక వింత సొబగు , సౌందర్యం తీసుకుని వచ్చాయి
నీరు , నిప్పు రెండూ అక్కింతం కవిత్వం లో కనిపంచే రెండు ప్రాథమిక అంశాలు .

నీరు అంటే కన్నీరు . కన్నీటి చుక్క చుట్టూతా అక్కింతం కవిత్వం అల్లుకుంది . కన్నీటిచుక్క అక్కింతం కవిత్వ రూపం . అగ్ని లేదా నిప్పు అక్కింతం కవిత్వ చైతన్యం. జీవితం లో సాధించవలసిన చిట్టచివరి లక్ష్యం ఏమిటి ? ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఉన్న మార్గాలేమిటి ? ఈ ప్రశ్నలకు జవాబు అన్వేషిస్తూనే సృష్టిలోని సమస్త జీవ రాసుల పట్లా అవధులు లేని , అవ్యాజమైన , ప్రేమ కురిపించడమే మనిషి చేరవలసిన చివరి గమ్యం అని అక్కింతం కవిత్వం చెపుతుంది

బలిదర్శన్ పేరుతొ అక్కింతం రాసిన దీర్ఘ కావ్యం కూడా మహాభారతం లోని బలి చక్రవర్తి , వామనుడి వృత్తాంతానికి ఆధునిక భాష్యం చెపుతుంది . ఓనం పండుగ నేపథ్యం లో రాసిన ఈ కావ్యం లో కవి తన చిన్నప్పుడు జరిగిన ఓనం పండుగతో ప్రస్తుత ఓనం పండుగ జరిగే విధానాన్ని పోల్చిచూసుకుని నిరాశ చెందుతాడు . తన కల చివర కనిపించిన బలి చక్రవర్తి తో సంవాదం చేస్తాడు . బలి చక్రవర్తి
తన సబ్మిసివ్ నేచర్ వలన ఇవాళ ఒక చిన్న నమూనాగా మాత్రమే మారిపోయాడు . అక్కింతం బలి దర్శన్ అతడికి కేరళ సాహిత్య అవార్డు తీసుకుని వచ్చింది

అక్కితం అచ్యుతన్ నంబూద్రి కేరళ పాలక్కాడ్ జిల్లా లోని కుమారనల్లూరు సమీపంలో ఉన్న అమేటిక్కర వద్ద 1926 మార్చి 18 న అమెత్తు అక్కితాత్తు మనాయిల్ వాసుదేవన్ నంబూద్రి, చెకూర్ మనాయక్కల్ పార్వతి అంతార్జానం దంపతులకు జన్మించాబు. సంస్కృతం, జ్యోతిషశాస్త్రం, పాఠశాల స్థాయిలో అభ్యసించిన తరువాత కళాశాలలో చేరి కూడా డిగ్రీ పూర్తిచేయలేదు

మంగళోదయం, యోగక్షేమం పత్రికలలో ఉప సంపాదకునిగా పనిచేశాడు. 1956 లో అతను ఆల్ ఇండియా రేడియో (AIR) కోజికోడ్ స్టేషన్‌లో చేరాడు. చేరి 1975 వరకు పనిచేశాడు. అక్కితం శ్రీదేవి అంతర్జనమ్ ను వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు కుమారుడు నారాయణన్, కుమార్తె శ్రీజా ఉన్నారు. కుటుంబం అమేట్టిక్కరలో నివసిస్తుంది. భారతీయ చిత్రకారుడు అక్కితం నారాయణన్ అతని సోదరుడు

46 కవిత్వ సంపుటాలు . ఖండ కావ్యాలు , పిల్లల పుస్తకాలు ఎన్ని రాసినా తనకు సంతృప్తిని ఇచ్చింది మాత్రం శ్రీమద్ మహాభాగవతం అనువాదం మాత్రమే అని అంటారు ఆయన . 2400 పేజీల బృహత్రంథం అది. అక్కింతం కి చాలా ఆలస్యంగా జ్ఞాన పీఠ్ లాభించింది . మలయాళం లో అక్కింతం జ్ఞానపీఠ్ అందుకున్న ఆరవ సాహితీవేత్త

తుపాకులు, కత్తులు తయారు చేసే ఉక్కుతో
మనం ట్రాక్టర్లు, నాగళ్లు తయారు చేద్దాం

ఆ బాంబులను తయారు చేయడానికి
వృథా చేసే అణుశక్తి తో
ప్రేమ దీపాలను వెలిగిద్దాం

చీకటి అంధ గ్రామ వీధుల వెంట.
పవిత్ర కాంతిని ప్రసరింపజేద్దాం

అజేయమైన ప్రేమ నుండి:
ఓ శాంతి పావురం, నీకు నమస్కారం
నీ రెక్కల చప్పుడు ఎప్పటికీ లేవాలి

ప్రేమ, శాంతి, కన్నీళ్లు అక్కింతం కవిత్వం లో పునరావృతమయ్యే ఇతివృత్తాలు. ఎం. లీలావతి ఆయన కవిత్వాన్ని "గడ్డకట్టిన కన్నీళ్లతో తయారుచేసిన పాల రాయి"అన్నారు. Humanism was not a mere principle for him; rather it remained the very aesthetic of his craft. His poems truly reflect a defence of integral human selfhood and an attempt to humanize the world. అని మరో విమర్శకుడు ఆర్. విశ్వనాథన్ అభిప్రాయ పడ్డారు.
అక్కింతం 15 అక్టోబర్ 2020 న మరణించారు.

**- వంశీకృష్ణ, 95734 27422**



---

# ఇప్పటి దృశ్యం...

రెప్పవాల్చని చూపు
పైకీ కిందకూ కదుపుతూ వేళ్లు
వేళ్ల సందులగుండా ఇసుకలా జారిపోతున్నది
దినమంతా

ఉబుసుపోని పలుకరింపులతో
ఉదయం ఉసూరుమంటూ
ఉనికిని చాటుకోవడానికి
బతుకులు దండెం మీద ఆరేసిన తడిబట్టలౌతూ

మంత్రకమండల జలం మీద చల్లినట్లు
కరవాణి ప్రకంపనల మైకంలో .
కర్తవ్యాలు సోమరితనం మరిగి
పాలుమాడిన గిన్నెలై
మనసు పొగచూరిన కమురుకంపై..

అసహజత్వం ఆవహించిన భూతమై
విశ్వగృహాన్ని మాంత్రికుడిభయానక
గుహాంతర్భాగం చేస్తూ
ఆబాలగోపాలం శప్తశిల్పాల్లా సోఫాల
అకుక్కునిపోయి

ఆప్యాయతలు ,అనురాగాలు
ఆటపాటల ఇంటిపనులు
ఇంటి కప్పు మూలలకు బల్లిపాతరలై దీనంగా
వేలాడుతూ

కడుపు నింపని కసినంతా
కాలుకదపకుండా వేలి కుదుపులతో
వెలిగక్కే వెకిలి సంస్కృతికి
నువ్వూ నేనూ అందరం
కుడితిలో పడ్డ కుందేళ్లలా
కుదేలవుతూ ......



**- తుమ్మూరి, 97015 22234**

---


# కవితల పూదోట - లక్ష్మణ్ కవిత్వం

**పుస్తక సమీక్ష**

కవిత్వం మొదలు ఎప్పుడు?
దాని జన్మస్థానం ఎక్కడ?
అనాదిగా అంతులేని ఈ నిరంతర
ప్రవాహానికి మూలం ఏది?
కవిది ఏ వర్గం?
కవిత్వానికి ఏది మూలం? ప్రకృతినీ, ఓ
మనిషిని కలిపిన మాటల మూటలు, అలా
అదో భావవ్యాప్తి .
మద్దికుంట లక్ష్మణ్ ఓ సాదాసీదామనిషి..
ఓ అసాధారణ కవి..
ఓ ప్రకృతి ప్రేమికుడు..
ఓ ప్రపంచ పరిశీలకుడు.. తనకంటూ
చెప్పుకోవడానికి ఓ కథ ఉన్న కథకుడు ..
భాషా ప్రవీణుడు..
భావ ప్రవీణుడు ...
ఓ మిత్రుడు "వర్గమూలం" పుస్తకం నాకు ఇచ్చినప్పుడు ఓ కవిత చదివి చూద్దామని పుస్తకం తెరిచాను, అంతే నన్ను చివరి కవిత పూర్తి చేసేదాకా తీసుకెళ్ళింది.
స్పష్టమైన లోతైన సంఘర్షణ తనకు
పల్లెకు మధ్య జరిగినట్టనిపించింది...
"దూరం"కవితలో "ఓ మనుమడా! జర గీ కొంగు నడుముకు చెక్కిపోదువురా" అని దూదేకుల పీరమ్మ అన్నప్పుడు, ఆడ మగ కులం మతం లేని 'మనిషితనపు ప్రేమ పరిమళాల గుభాళింపు మనల్ని చుట్టుముడుతుంది.స్వచ్ఛమైన మనుషులు ఒక్కసారి మన మనసులో మైళ్ల దూరంలో ఉన్న జ్ఞాపకాల రూపంలో అక్షరాలై కళ్ళకు కనపతారు . " జర మావోల్ల ఇంటిదాక వొయ్యి మతులావు అరుసకరా అల్లుడా.. నా చిన్న బిడ్డ లచ్చిమవ్వను నీకే ఇత్తగని" మక్క తవ్వుతూ తెనుగు మల్లవ్వత్త ఎంత ప్రేమగా అన్నది. ఈనాడు మనుషుల్లో పేరుకుపోయిన సంకుచిత స్వార్థభావాలను అత్త మక్కతవ్వే కొంకతో తవ్వినట్టు అనిపించింది.
నాడు ఏదైనా ఊరికి బస్సు దిగి పిల్ల తొవ్వ పొంటి పోయేటోల్లం. మోదుగుచెట్లు ,పొలం ఒడ్లు, నల్ల తుమ్మ చెట్లు, సిమ్మెట్లు ,ఎగుడు దిగుడు ఓర్రెలు నోరులేకున్నా 'మంచిగున్నవా బిడ్డ !' అన్నట్లు వినిపించేది.

మనిషి తన ఉన్మాదంతో మనిషితనాన్ని చంపుతుంటే లక్ష్మణ్ మనస్సు చివిక్కుమంటుంది. ఎందుకంటే తను పట్టింది పెన్ను ,గన్ను కాదు కదా... ప్రకృతిలో కనపడని వస్తువుల గురించి కంటికి కనిపించని భావలోకాల్లో సగటు మనిషిని ఊరేగించుట మాత్రమే తెలుసు అతనికి.. తలలు తెగిపడినప్పుడు, తుపాకుల శబ్దం వినపడినప్పుడు.. అతని హృదయం తల్లడిల్లుతుంది. అందుకే మనిషిని మనిషిగా చూసే మిషన్ కావాలన్నాడు. పుట్టగానే అది లోపల పెట్టే పద్ధతుంటే బాగుండు అంటాడు ..

"తేడా"లో మనిషి బుద్ధి.. స్థానాన్ని బట్టి
మారుతుంది అని సున్నితంగా చెప్పాడు.
స్నేహితుడే ,మంచి స్నేహితుడే స్నేహితున్ని నమ్మొచ్చు
కానీ బాధంతా మంచి భర్త అవుతాడా.. అని



అనుమానపడ్డాడు...

అందమైన రంగు రంగుల అక్షరాలు వాక్యాలుగా అల్లితే కవిత్వం కాదు, కవిత్వం మాత్రమే కవిత్వం కావాలంటాడు. లేకపోతే ఎంత అందమైన వాక్యాన్నైనా చెత్తబుట్టకెత్తాలంటాడు.

నీళ్ల చుట్టూపల్లె ..
పల్లె చుట్టూ నీళ్లు ఉంటే చాలు ప్రపంచాన్ని అంతటినీ పల్లెటూరే సొత్తది..

వర్షం కురిసి నీటి వనరులు సమృద్ధిగా ఉన్నప్పుడు..
"50వేల అప్పు బిషాదమెంత అని నర్ర మల్ రెడ్డి నాగటి కర్రు భుజం మీద పెట్టుకొని పొలం దారి పడ్తడు"అనడం వెనుక నీళ్లకు ఉన్న బలం వాన కున్న గొప్పతనం చెప్తాడు కవి. పల్లె బలాన్ని, బలగాన్ని లక్ష్మణ్ కళ్ళతోటి చూసిండు.

"జీవులు 84 లక్షలు చావు పుట్టుకలు ఇక్కడ" అంటూ వైరాగ్యమృతాన్ని కల్లులో పోసి అందించిన ఎల్లగౌడులో మద్దికుంట ఓ జీవిత సారాంశం తెలిసిన గురువును చూశాడు .

"ఒక్కో జ్ఞాపకం "లో బొడుగెరాళ్ళు, సర్కారు తుమ్మ ముళ్ళు ,పల్లేరు కాయలు ,బొటాబొటా రక్తం, ఒళ్లంతా ఉక్కపోత యాదికి తెస్తడు.దీని అర్థం జీవితంలో కష్టాలు లేనిదే జ్ఞాపకాలు లేవు .అవి లేనిదే జీవితం లేదు. లక్ష్మణ్ దృష్టిలో నమ్మకమే ఒయాసిస్ గా మారుతుంది .నమ్మకమే మేఘమై కురుస్తుంది. మద్దికుంట అర్థాలు.. అంతరార్థాలు.. అంతరంగాలు... అన్నీఇన్నీకావు .. ఎన్నెన్నో.....

ఒకప్పుడు సకల సౌభాగ్యాలతో ...పెయ్యి నిండా ఆభరణాలతో వెలిగిన తల్లి సైబర్ కేఫ్ ముందు చీపురు ఎందుకు పట్టిందో.. గ్లోబలైజేషన్ మాయ సగటు మనిషిని ఎంత దీనావస్థలోకి నెట్టిందో కళ్ళకు కట్టినట్లు "పల్లెతల్లి" కవితలో చూస్తాం....

పల్లె పరిస్థితి మారినా తీరు మారలే ..
స్వచ్ఛమైన పల్లె తల్లి పట్నంలో పొగసూరుడు
ఓర్చులేకపోయిన లక్ష్మణ్ ప్రశ్నిస్తూ ..సమాధానాలు
వెతుకుతూ .. వెళ్ళిపోయిండు...

"ఏముంది భాయ్! రాత్రి అయితే ఎప్పుడు తెల్లారుతుందని సూసుడు.. తెల్లారితేముంది మల్ల ఎప్పుడు రాత్రి అయితదని ఎదిరి సూసుడు.." అంటూ దోస్తు రాబన్ క్యాన్సర్ నొప్పి భరించలేక కాల సర్పం ముందు అచేతనుడై మృత్యువు ముందు మోకరిల్లితే ... అదేదో తన ప్రాణమే పోతున్నట్లుగా ఉంటుంది మద్దికుంటకు. ఎంతైనా "స్నేహ ఖైదీ" కదా!

తన స్నేహితుడు మృత్యువు అంచులో ఉంటే తనకి ఎట్లా మనసున పడుతది..

"తక్కెడ" లో
"వాళ్ళ చెమట చుక్కలు బరువు ఎప్పుడు అలుకగనే" అంటూ శ్రమజీవుల కష్టాన్ని కొలిసే సెంటు తుంపరల తెంపరితనాన్ని ఎండగడతాడు కవి.

హలం పట్టి పొలం దున్నే వాళ్ల
కోసం తాను కలంబట్టిండు..

" పొలములో దిగేది రైతు.. కల్లం ల దిగేది దళారి" పండించుటలో ఉన్న నేర్పు పంట అమ్ముట్లో లేక పాయే అని అన్నదాతలు పక్షాన నిలిచాడు ..

ఇక జూకంటి తన కంటితో మద్దికుంటను చాలా ఏండ్లు చూసినట్టు ఉండు..

అందుకే ఇట్ల రాసిండు ..
70 రూపాయల జీతం చేసిన పిల్లగాడు కాంపౌడర్ గా,
ఆర్ఎంపీ గా, బ్రతుకు పోరాటంలో చేసిన పాత్రలు ఎన్నో...

ఎన్ని చేసినా ఆఖరికి తన వృత్తి పవృత్తి .. అన్ని ప్రకృతి తోటే... అందులో పూసిన లేత పువ్వులతోటే...
వారికి విద్యను అందించి వికసింపజేసి విద్యా కుసుమాలుగా చేయడమే లక్ష్మణ్ లక్ష్యం ....
అదే నెరవేర్చుకున్నాడు
ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు..

మద్దికుంట లక్ష్మణ్ గారు పండించిన "కవితల పూదోట "లో కొన్ని పూలు తెంపి సువాసనలు వెదజల్లే పుష్పగుచ్ఛం చేసినట్టుగా ఉంది ఈ పుస్తకం...

ఇంకా ఆ తోట నుంచి కవితా సువాసనలు గుభాళిస్తూనే ఉన్నాయి...

**- ముసరె, 7032437389**

---

# రేడియమ్ కవితలు

### గమ్యం
నీ
హృదయానికి
తెలుసు
మార్గం
పరుగెత్తనీ
దాని
గమ్యం వైపు

### వెయ్యి పడగలు
పడగలు వెయ్యి
లోతైన నుయ్యి
తీరదా దప్పిక
దిగితే తప్పక

### దూరం
కాళ్ళల్లో
సత్తువ ఉంటే
గమ్యం
దూరం కాదు
హృదయంలో
ప్రేమ ఉంటే
బంధువులు
దూరం కారు



92915 27757

---

# రచనలకు ఆహ్వానం

సాహిత్య పేజీ కోసం కవులు, రచయితల నుండి కథలు, కవిత్వం, సాహిత్య వ్యాసాలు, పుస్తక సమీక్షలు మొదలైనవి..
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp 9247580946

# పుస్తక సమీక్షల కోసం...

తమ కొత్త పుస్తకాలను రెండు ప్రతులను ఈ దిగువ చిరునామాకు పంపించగలరు.
43/A, MLA Colony, Road No. 12,
Banjara Hills, Hyderabad. Telangana- 500034.

# ఎంజీఎం పెద్ద ఆసుపత్రిలో పేదలకు చికిత్స కరువు

- ఎంజీఎం డాక్టర్లు మానవత్వాన్ని మరిచారు
- పేదల ఆసుపత్రికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవా?
- మంత్రులకు కమీషన్లు తప్ప ప్రజారోగ్యం పై చిత్తశుద్ధి లేదు
- కలెక్టర్ పర్యవేక్షించిన అధికారుల్లో మార్పు రాని వైనం
- బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్



**వరంగల్ మహా;** గత కొంతకాలంగా ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కు, పేదల పెద్ద ఆసుపత్రిలో చోటు చేసుకుంటున్న వరుస ఘటనలపై భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో పాటు జిల్లా బిజెపి నేతలు స్పందించారు. శనివారం ఇద్దరి పసిపిల్లలకు ఒకే ఆక్సిజన్ సిలిండర్ తో ఆక్సిజన్ అందించడమే కాకుండా పిల్లల వార్డు నుండి పిల్లలకు ఎక్స్ రే కు తీసుకు వెళ్లాల్సిన సమయంలో దాయమ్మ గాని టె కేర్ కు చెందిన వారు చికిత్స పొందుతున్న పిల్లలతో రాకుండా ఆక్సిజన్ సిలిండర్ ను వారి తల్లిదండ్రులే పట్టుకొని ఎక్స్ రే కోసం తమ పిల్లలను తీసుకు వెళ్లిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇటీవల ఎంజీఎంలో చోటు చేసుకున్న వరుస ఘటనల పై బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తోపాటు జిల్లా బిజెపి నేతలతో కలిసి ఆదివారం ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆస్పత్రిలోని పిల్లల వార్డు, అత్యవసర విభాగంతో పాటు , పలు విభాగాలను సందర్శించి, వైద్య సేవల పై డ్యూటీ డాక్టర్స్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు మీడియాతో మాట్లాడుతూ ఎంజీఎం ఆస్పత్రిలోని వైద్యాధికారులు, డాక్టర్లు పూర్తిగా మానవత్వాన్ని మరిచారని పేదల ప్రాణాలు గాలికి వదిలేసి, రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం మరిచిపోయి కొంతమంది వైద్య అధికారులు డబ్బే ప్రధానంగా హైదరాబాదు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ లో భాగస్వాములై అక్కడి నుండి వాట్సాప్ లో రోగులకు అత్యవసర చికిత్సలు ఏ విధంగా చేయాలో జూనియర్ డాక్టర్లకు చెబుతున్న తీరు చాలా బాధాకరమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్య వైద్యం పై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ముఖ్యంగా ప్రజా వైద్యం పైన శ్రద్ధ అసలు లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇటీవల సీఎం నుండి మంత్రుల వరకు కాంట్రాక్టుల్లో కమిషన్ల పంచాయతీలు తప్ప ప్రజారోగ్యం పై ధ్యాస లేదని ధ్వజమెత్తారు. ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కుగా ఉన్న ఎంజీఎం పరిస్థితి ఇలా ఉంటే ప్రజల ప్రాణాలకు రక్షణ ఎవరిస్తారని ప్రశ్నించారు. ఎంజీఎం హాస్పిటల్ లో సూపరిండెంట్ నుంచి ఆర్ఎంలు, డ్యూటీ డాక్టర్లు, హెచ్ఓడీలు దాకా అందరూ కూడా రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్న వీళ్ళ పై కనీసం సమీక్ష చేసే పరిస్థితిలో ప్రభుత్వ యంత్రాంగం గానీ స్థానిక మంత్రి తో పాటు ఎమ్మెల్యేలు కూడా లేరని కేవలం సందర్శనలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. పేదల ప్రాణాలు కాపాడే ఎంజీఎం హాస్పిటల్ ప్రస్తుతం వెంటిలేటర్ పై ఉన్నదని ఎంజిఎం హాస్పిటల్ లో శనివారం జరిగిన ఘటనే ఇందుకు సాక్ష్యమని అన్నారు. పేదల ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన ఎంజీఎం హాస్పిటల్ తన ప్రాణాలను రక్షించమని వేడుకునే దీనస్థితికి చేరుకుందని అయిన వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ కొన్ని ఘటనలు చుస్తే పేషెంట్స్ ను ఎలుకలు కొరుకుతున్నాయి, పేషెంట్స్ కు ఒక బ్లడ్ గ్రూప్ కు బదులు మరో బ్లడ్ గ్రూప్ ఎక్కిస్తున్నారని ఇక్కడ ఎవరు కూడా ఉద్యోగాలు సరిగా చేయడం లేదని హైదరాబాదులో మల్టీ సూపర్ స్పెషాలిటీ ప్రైవేట్ హాస్పటల్లో పెద్ద డాక్టర్లు విధుల్లో ఉంటున్నారని తెలుస్తోంది. అసలు పసి పిల్లల ప్రాణాలకు భరోసా ఏదని బిజెపి ప్రశ్నిస్తోంది? ఎంజీఎం హాస్పిటల్ పై నిత్యం పర్యవేక్షణ ఉండాలని పరిశుభ్రతను పాటించాలని గతంలో బిజెపి ధర్నా కూడా చేసిందని తెలిపారు. ఎంజీఎం దుస్థితి పై జిల్లా కలెక్టర్ ను సంప్రదిస్తే ప్రభుత్వం వద్ద నిధుల కొరత ఉందని ఎంజీఎం లో నెలకొన్న పరిస్థితుల పై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నామని త్వరలో సమస్యలు తీరిపోతాయని వారు అంటున్నారు. మీడియా ముఖంగా స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి కొండా సురేఖ ను సూటిగా ప్రశ్నిస్తున్నాం మీరు కమిషన్ల మీద ధ్యాస పెట్టే బదులు ఎంజిఎం పై శ్రద్ధ పెడితే పేద ప్రజలకు కనీసం మెరుగైన వైద్యమైన అందుతుందని మీ వ్యక్తిగత కాంట్రాక్టర్ల కు డబ్బులు కాదు ఏంజిఎం అభివృద్ధికి నిధులు తీసుకురండి అందులో కూడా కమిషన్లు తీసుకోవచ్చునని గుర్తు చేశారు. ఎంజీఎం హాస్పిటల్ లో పరికరాలు సరిగ్గా పనిచేయక, పూర్తిస్థాయిలో మందులు లేక, ల్యాబ్లో పరీక్షలు ఆలస్యమై, సరైన వైద్యం అందక రోగులు చాలా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం పై, స్థానిక మంత్రి, ఎమ్మెల్యేల పై ఒత్తిడి తెచ్చి ఎంజీఎం అభివృద్ధి అయ్యే విధంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని, నిరాహార దీక్షలకు కూడా వెనకాడమని ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు హెచ్చరించారు.

# రంగు మారిన మంచినీటి సరఫరాపై స్పందించిన మేయర్

## ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీటినే అందించాలి

### అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన మేయర్



**వరంగల్ మహా;** గత రెండు రోజులుగా వరంగల్ నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా అందించే మంచినీరు పసుపు పచ్చని రంగులో నీటి సరఫరా అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. నగరంలో ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ఫిల్టర్ బెడ్ ద్వారా రంగు మారిన నీటి సరఫరా అంశం పై కొన్ని ప్రచార మాధ్యమాలలో వార్తలు చక్కర్లు కొడుతున్న క్రమంలో ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి దృష్టికి రాగా ఆమె వెంటనే స్పందించి కాకతీయ ఫిల్టర్ బెడ్, దేశాయిపేట లోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ లను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నీటి సరఫరా తీరు, మారిన నీటి రంగు నాణ్యత గురించి అధికారుల పై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నీటి నాణ్యతను పరిశీలించిన మేయర్ ఫిల్టర్ అయిన నీరు పసుపు పచ్చని రంగులో ఉన్న నీటిని గమనించిన మేయర్ మంచి నీటి శుద్ధికరణ పూర్తిస్థాయిలో జరగాలని నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ ల నుండి వచ్చే రా వాటర్ లో సమస్య ఏర్పడిందని వర్షాకాలం ముగింపు సమయంలో ఇలాంటి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటుందని, గత సంవత్సరం కూడా ఈ సమస్య ఉత్పన్నం అయిందని, పూర్తిగా సమస్యను పరిష్కారించి నేటి (సోమవారం) నుండి శుద్ధమైన నీరు సరఫరా జరుగుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, ఈఈ రవి కుమార్, డి ఈ సతీష్, ఏ ఈ హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత సామూహిక వివాహాలకు వేదికగా నిలిచిన బెల్లంపల్లి

- తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు అభినందన
- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**బెల్లంపల్లి, మహా:** నిరుపేదల వివాహాలకు ఆదివారం నాడు తిలక్ ఆకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బెల్లంపల్లి పట్టణంలోని శివాలయం వేదికగా మారింది. కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా నియోజకవర్గంలోని 20 నూతన వధూవరులైన జంటలకు తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివాహ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో తిలక్ వాకర్స్ అసోసియేషన్ ప్రత్యేకతను సంపాదించుకుందని అదేవిధంగా సామాజిక సేవలలో భాగంగా ఉచిత సామూహిక వివాహాలకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామం అని,ఇలాంటి సత్కార్యాలకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది,"అని తెలిపారు. తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ఘనంగా అభినందించారు. అనంతరం వేదమంత్రాలు సాక్షిగాఒక్కటైన జంటలను వెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో పాటు మాజీ ఎమ్మెల్యే దుర్గంచిన్నయ్య పట్టణంలోని పలు రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు స్వయంగా పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించారు.ఈసందర్భంగా వివాహ వేడుకల్లో పాల్గొన్న నూతన వధూవరులకు పట్టువస్త్రాల తోపాటు బంగారు పుస్తెలు మట్టేలు,గృహ వస్తు సామాగ్రిని సైతం తిలక్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వేదమంత్రాల సాక్షిగా ఒక్కటైన వధూవరుల కుటుంబాలకు ఉచితంగా అందజేశారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని సైతం నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా తిలకు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం రాజం, ప్రధానకార్యదర్శి కంటేవాడనాగేష్, ఉపాధ్యక్షుడు రంగరామన్న లు మాట్లాడుతూ నేటి పరిస్థితులలో వివాహ వేడుకలు ఆర్థిక పరమైన అంశాలతో ముడిపడి ఉన్న కారణంగా చాలా ఇబ్బందులను నిరుపేద కుటుంబాలు ఎదుర్కొంటున్నాయని వాటిని అధిగమించేందుకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివాహ వేడుకలుజరిపించాలని నిర్ణయించుకున్నామని సంబంధిత కార్యక్రమానికి పట్టణంలోని పలు వురువ్యాపారులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ రాజకీయ పక్షా లనాయకులు మరియు దాతలుముందుకు రావడంతో ఉచిత సామూహిక వివాహ వేడుకలను చేపట్టామని వివరించారు.రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు ప్రకటించారు.



# ప్రేమ విఫలం కావడంతో యువకుడు బలవన్మరణం

### సూసైడ్ నోట్ లో ఓ జన్మంటూ ఉంటే,, అమ్మానాన్న మళ్ళీ మీకే పుడతాను

**రాజేంద్రనగర్ మహా ;** ప్రేమ విఫలం కావడంతో తీవ్ర మనోవేదనకు గురైన వడ్డే మహేష్ అనే యువకుడు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన శంషాబాద్ ఆర్జీఐ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. సంఘటనకు సంబంధించిన వివరాలు స్థానికులు తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీకి చెందిన యువకుడు వడ్డే మహేష్ కొన్ని సంవత్సరాలుగా ఒక యువతని ప్రేమిస్తున్నాడు, ఆమె ఇటీవల కొన్ని రోజులుగా వడ్డే మహేష్‌ను దూరం పెట్టడంతో నిరాశకు గురైన మహేష్ మనోవేదనతో రగిలిపోతూ ఆదివారం తెల్లవారుజామున పశువుల పాకలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. అతడు సూసైడ్ నోట్ ను గోడకు అతికించాడు. హ నోట్ లో యువతి ప్రేమ విఫలం కావడంతోనే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలిపాడు. మళ్లీ ఓ జన్మ అంటూ ఉంటే, ఐ లవ్, అమ్మ నాన్న మళ్లీ మీకే పుడతాను అంటూ మధు తన చివరి మాటలను లెటర్ రూపంలో రాశాడు. తన అంత్యక్రియలకు స్నేహితులందరిని పిలవాలని పేర్కొన్నాడు. స్థానికుల సమాచారంతో ఆర్జీఐ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పూర్తి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణ రైసింగ్ 2047 సమిష్టిగా సాధిద్దాం

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మహా :** తెలంగాణ రైసింగ్ 2047 లక్ష్యాన్ని రాష్ట్ర యువత సమిష్టిగా సాధించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎఎంసి మైదానంలో సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డి.సి.పి. ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (పి.పి.) కె.వెంకటేశ్వర్లు, మందమర్రి జిఎం రాధాకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైసింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి చేసి దేశంలో నంబర్ 1 స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర యువత సమిష్టిగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక వృత్తి విద్య కోర్సులను అనిపిస్తుందని తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా అనేక కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని వివరించారు. నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్య శిక్షణతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న వృత్తి విద్య కోర్సుల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలకు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగం పొందిన వారు తమ రంగంలో నైపుణ్యత సాధించాలని తెలిపారు. యువత రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్పీ బదిలీకి ఓ అధికార పార్టీ నేత ప్రయత్నిస్తున్నారా?

## నిజాయితీ గల ఆఫీసర్ తో తమ పనులు చక్కబడవనా?

## ప్రయత్నంలో అధికారులు కూడా భాగస్వాములేనా?



**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గత ఆరు నెలలుగా శాంతి భద్రతల విషయంలో కొంత మార్పు వచ్చిందని ప్రజలు చెబుతున్నారు. వరంగల్ సబ్ డివిజన్ లో అక్రమ కేసులు నమోదు కాకపోకావడం, పోలీసుల వేధింపులు, బాధితుల ఫిర్యాదుల పై కాస్త స్పందించడం, కేసులను క్షుణ్ణంగా పరిశీలించడం న్యాయపరంగా బాధితులకు అండగా నిలవడం వంటి అంశాల తో పాటు శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాత్రి పగలు అనే తేడా లేకుండా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకే వరంగల్ సబ్ డివిజన్ ఏఎస్పి శుభమ్ ప్రకాష్ ఐపీఎస్ అధికారే స్వయంగా పర్యవేక్షించడం పై కొంతమంది అధికారులకు ఇబ్బందికరంగా మారిందనే చెప్పవచ్చు. ఈ క్రమంలో ఓ అధికార పార్టీ నేత ఇలాంటి నిజాయితీ గల ఆఫీసర్ తో తమ పనులు చెక్క పెట్టలేమని, మేము అనుకున్న పనులు కావడం లేదని, మా నాయకులకు అనుకూలంగా ఏ పనులు కావడం లేదని అలాగే మా హుకుంను ఆచరించే ఆఫీసర్గా ఉండాలే గాని ఇలా ప్రజల కోసం పనిచేసే ఆఫీసర్ మాకు వద్దని ఏఎస్పి ఉన్నతాధికారి బదిలీకి అధికార పార్టీ ప్రజా ప్రతినిధి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని పోలీస్ శాఖలో గుసగుసలు వినపడుతున్నాయి. ఇంత నిజాయితీ నిబద్ధత కలిగిన పోలీస్ ఉన్నతాధికారి వల్ల మాకు కూడా కొంత ఇబ్బంది లేకపోలేదని ఆ ప్రజాప్రతినిధితో మొరపెట్టుకున్న పోలీసు అధికారులు ఈ ప్రయత్నంలో వారు కూడా భాగస్వాములేనని వదంతులు వినపడుతున్నాయి. వరంగల్ సబ్ డివిజన్ లో గతంలో జరిగిన కొన్ని సంఘటనలు, అక్రమ కేసులు, అవినీతి, కేసుల్లో అవకతవకలు దృష్టిలో పెట్టుకొని దీనిని ప్రక్షాళన చేసే దిశగా చర్యలు తీసుకోవడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకొని వరంగల్ ఏసీపి కార్యాలయంలో ఎన్నడూ లేని విధంగా నిబద్ధత కలిగిన ఓ ఐపీఎస్ ఆఫీసర్ ను నియమించడం జరిగింది. కాగా గత ఆరు నెలలుగా వరంగల్ తూర్పులో శాంతి భద్రతల విషయంలో ఒక ఐపీఎస్ ఆఫీసర్ ఇంత చొరవ చూపడం, ప్రజలకు పోలీసుల పై పూర్తిస్థాయిలో విశ్వాసం కలిగించే విధంగా చర్యలు తీసుకోవడం ఇదే మొదటిసారి అని ఇటు పోలీసుల లోనూ ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కానీ ఇది కొందరికి మాత్రమే ఇబ్బంది కావడం ఇలాంటి ఆఫీసర్ ను బదిలీ చేయాలనే ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో ఈ విషయం పై పోలీస్ కమిషనర్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే.



# రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

## బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్

**బెల్లంపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 సంవత్సరాల వయసుగల విద్యార్థులకు 33 రంగాలలో ప్రతిభ కలిగిన వారికి రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు ప్రధానం చేస్తున్నట్టు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు...విద్యార్థులు దరఖాస్తు చేసే వివిధ రంగాలు...దేశభక్తి పాటలు,భరతనాట్యం, గిటార్, కీబోర్డు ప్లేయింగ్.ఫ్లూటు, పర్వతాహోరణ, యోగా,చిత్రలేఖనం, కార్టూన్స్, కవిత్వం , జానపద నృత్యం, జానపద పాటలు,మిమిక్రీ ,మ్యాజిక్, సైకిలింగ్,వాలీబాల్,కబడ్డీ,కోకో, బ్యాట్మెంటన్,చెస్,ఫుట్బాల్,రన్నింగ్, జాతీయ సమైక్యత శిబిరం, కరాటే, కూచిపూడి, కోలాటం, తబలా, బతుకమ్మ, స్విమ్మింగ్, బాస్కెట్బాల్,స్కేటింగ్,టెన్నిస్ ,అర్చరి వంటి సంబంధిత రంగాలలో నైపుణ్యం గల విద్యార్థులకు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు దరఖాస్తు చివరి తేదీ 5.11.2025 రోజు వరకు సాయంత్రం ఐదుగంటల వరకుస్వీకరించబడును కావున నైపుణ్యంగల విద్యార్థులు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్ల తోపాటు బయోడేటా దరఖాస్తుదారుని ఫోటో జత చేసి వారి దరఖాస్తును పోస్ట్ ద్వారా స్వీకరించబడునని వెల్లడించారు.ప్రతిభగల దరఖాస్తుదారులు వలస సుభాష్ చంద్ర బోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక ఇంటి నెంబర్ 292 గ్రామము. కూరెల్ల. మండలం కోహెడ. జిల్లా సిద్దిపేట .పిన్ నెంబర్ 505473 పంపించాలని సూచించారు.




# బ్యాంకాక్ ప్రయాణికుని వద్ద 4,15 కేజీల నిషేధిత హైడ్రోపోనిక్ పౌడర్ స్వాధీనం

## 4.15 కోట్ల విలువ

### డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు

**రాజేంద్రనగర్ మహా ;** బ్యాంకాక్ నుండి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చిన ఒక భారతీయ ప్రయాణికున్ని నిర్దిష్ట సమాచారంతో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు అడ్డగించారు. అనుమానం ఉన్న బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీలు చేయడంతో ముద్దగా ఉన్న ఆకుపచ్చని పదార్థం కలిగి ఉన్న ప్యాకెట్లను డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇది గంజాయికి పాజిటివ్గా తేలింది. లగేజ్ బ్యాగ్ లో ఒక అడుగు లోపల హైడ్రోపోనిక్ 4.15 కేజీల మత్తు పదార్థాం పచ్చని కలుపు పౌడర్ ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 4.15 కోట్లు ఉంటుందని అధికారుల అంచనా. ప్రయాణికున్ని ఎన్ డి పి ఎస్ చట్టం 1985 నిబంధనల ప్రకారం అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు.

# స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలి



## మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్

**రాజేంద్రనగర్, మహా ;** అధిష్టానం ఆదేశాలతో శంషాబాద్ మండలం లోని గ్రామాలలో మండల అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో గ్రామస్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత సమావేశం ఆదివారం పెద్దతూప్రా గ్రామంలో నిర్వహించారు. ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలి అన్నారు. చేతగాని కాంగ్రెస్ పాలనలో సామాన్య ప్రజలతో పాటు అన్ని రంగాల ప్రజలు ఎంతో నష్టపోయారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలింది, రాష్ట్రం లో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందన్నారు. ఆర్థిక సంక్షోభావాన్ని అధిగమించాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికలలో వార్డు స్థాయి నుండి జడ్పీటీసీ వరకు అనింటిని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంటా సతీష్, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, సయ్యద్ గౌస్ పాషా, మాజీ సర్పంచ్ బిక్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ బొగ్గుల లక్ష్మయ్య, వెంకటయ్య రాజు, బిఆర్ఎస్ నాయకులుటి, దాస్, గోవింద్, గౌతమ్, అంకం బాలయ్య విద్యాచరణ్, జె రాజు, శ్రీనాథ్, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతాం..

## టిడబ్లుజెఎఫ్ ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్..



**ఆమనగల్లు, మహా:** టిడబ్ల్యూజేఎఫ్ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఆమనగల్లు బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు.ఆదివారం ఆమనగల్ లు పట్టణ కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టులకు అక్రిడేషన్స్,హెల్త్ కార్డు,ఇండ్ల ప్లాట్ల కొరకై టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సాధించేవరకు పోరాడుతామని అన్నారు.ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.జర్నలిస్టులంతా ఐక్యతతో ముందుకు సాగి మనకు దక్కాల్సిన హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందించేలా పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేసిన జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు యూనుస్,టిడబ్లుజెఎఫ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి నరేష్,బ్లాక్ గౌరవ అధ్యక్షులు నర్సింహ్మా,ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి,కోశాధికారి యాదగిరి,సంఘం సభ్యులు తూర్పు శ్రీను,హాఫీజ్ ,శేఖర్,ఇమ్రాన్,ఖలీమ్,యాదగిరి,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## సంక్షేమ పథకాలు పేదలకు పంచడమే ప్రభుత్వ ధ్యేయం



**మంచిర్యాల, మహా :** లక్షెటిపేట వ్యవసాయ యార్డులో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా ఆర్టిఏ సభ్యులు అంకతి శ్రీనివాస్, లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్ లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ల ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి 95 చెక్కులు పంచడం జరిగిందని వెల్లడించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్వల్ప అనారోగ్య కారణంగా అందుబాటులో లేకున్నా కూడా నియోజక వర్గ ప్రజల గురించి నిరంతరం ఆలోచిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ప్రజలకు అందించాలని సూచించారని అన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ మధ్య కొంతమంది ఎమ్మెల్యే ఆరోగ్య సమస్యపై తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని వివరించారు. తప్పుడు వదంతులు ప్రజలు నమ్మరాదని వారు వెల్లడించారు.

# సెలవు రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ సీజ్ చేయాలి

## ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రేశ్వంత్, చరణ్ గౌడ్

## శ్రీ చైతన్య పాఠశాలపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి



**మొయినాబాద్ మహా:** ఆదివారం సెలవు రోజు తరగతులు నిర్వహిస్తున్న మొయినాబాద్ శ్రీ చైతన్య స్కూల్ ను వెంటనే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రేశ్వంత్ చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముందస్తు సమాచారంతో మొయినాబాద్ శ్రీ చైతన్య స్కూల్ ను సందర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సందర్శించి తరగతులు బహిష్కరించి పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్,చరణ్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ రోజు రోజుకు పెరిగి పోతుందని ఆరోపించారు. టీవీ, పేపర్ లలో భారీ యాడ్స్ ద్వారా అమాయక తల్లి దండ్రుల నుంచి అడ్మిషన్లు తీసుకొని లక్షలో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఆదివారం రోజు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ.. విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఒత్తిడి వేధింపులు తట్టుకోలేక రాష్ట్రంలో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారని అయినా విద్యాశాఖ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. మొయినాబాద్ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా అర్హత బీఈడీ చేసినటువంటి టీచర్లు లేరని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూంలు లేవని అన్నారు. వెంటనే డిఈఓ,ఎంఈఓ పాఠశాలను సందర్శించి శ్రీ చైతన్య స్కూలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ నాయకులు, సాయి, మని గౌడ్, హర్ష, వినీత్, బన్నీ గౌడ్, అభి, భాను ప్రసాద్, వరుణ్ సందేశ్, సన్నీ పాల్గొన్నారు.

# మనసుంటే మార్గం ఉంటది

## పౌల్ట్రీ రైతులకు ఊరట కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- రూ. 5.50 కోట్ల పౌల్ట్రీ పన్నుల బకాయిల రద్దు
- ఎమ్మెల్యే శంకర్ ను ప్రశంసలతో ముంచెత్తిన పౌల్ట్రీ రైతులు
- సన్మానాలతో ఉక్కిరిబిక్కిరిచేసిన పౌల్ట్రీ రైతాంగం
- గత ప్రభుత్వ తీరు పట్ల విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే శంకర్, పౌల్ట్రీ రైతాంగం



**షాద్ నగర్, మహా:** ఎదుటి వారిపై ప్రేమ, మనసు ఉంటే మార్గం ఉంటుంది.. చేయాల్సిన పనిపై శ్రద్ధ, ఆసక్తి, పట్టుదల నిర్దేశించుకుని లక్ష్యాన్ని సాధించగలిగితే చేయనిదంటు ఏమీ లేదనీ రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ రైతుల విషయంలో పూర్తి న్యాయం చేసిందని రైతుల పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న నిదర్శనం ఇదేనని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో సుమారు వందమందికి పైగా పౌల్ట్రీ రైతుల మున్సిపల్ పన్నుల విషయంలో రూ.5 కోట్ల 50 లక్షల 9వేల 434 ఎత్తివేయడంతో స్థానిక బివి రావు నగర్ పౌల్ట్రీ రైతాంగం వెంకటనారాయణ, రామారావు, వసంత రావు తదితరులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర స్థానిక నాయకులను పౌల్ట్రీ రైతులు భారీ శాలువా పుష్పగుచ్చాలు ఎమ్మెల్యే శంకర్ కు ఇచ్చి సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఇదో గొప్ప సంచలన నిర్ణయం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆనందం వ్యక్తం చేశారు. పౌల్ట్రీ పన్నులు ఐదున్నర కోట్లు ఎత్తివేయడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కమిషనర్ టికే శ్రీదేవిలకు రైతాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం రాజకీయంగా పోటీ రైతుల విషయంలో అరాచకం సృష్టించిందని వారిని రాజకీయ పావులుగా వాడుకొని సమస్య పరిష్కారం కాకుండా చేసిందని విమర్శలు గుప్పించారు. రైతులు అందరి పక్షమని, కష్టపడి పనిచేసే ప్రభుత్వాలపై ఆధారపడకుండా వాళ్ల పని వాళ్లు చేసుకుంటూ ఉంటారని అలాంటివారిని రాజకీయ రుంపిలో దింపి తమ రాజకీయ పదం కదుపుకున్నారని గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతులపై ప్రేమ మనసు ఉంటే సమస్య పరిష్కారం అవుతుందని ఊరికే ప్రేమ నటించే వారితో ఏం న్యాయం జరుగుతుందని అన్నారు. రైతులను రాజకీయాల్లోకి లాగాకూడదని వారికి స్వేచ్ఛ కల్పించాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వాలు ఉంటాయి పోతాయి అదేవిధంగా ఎమ్మెల్యేలు కూడా మారుతుంటారు అంతేకానీ సమస్య తీర్చకుండా వారిని రాజకీయ పౌలుగా మార్చడం సరికాదని ఎమ్మెల్యే హితవు పలికారు. గత ప్రభుత్వం పనుల విషయంలో రైతులపై కేసులు వేశారని ఇది చాలా దారుణమని ఆ కేసుల అంశాన్ని కూడా ప్రభుత్వంతో మాట్లాడి వాటిని ఎత్తివేస్తామని అన్నారు. బివి రావు నగర్ పౌల్ట్రీలో 50 లక్షల రూపాయలు మంజూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

**గత ప్రభుత్వ వైఫల్యం - వెంకటనారాయణ**

గత ప్రభుత్వ వైఫల్యం కారణంగానే పౌల్ట్రీ రైతుల పన్నుల విషయంలో న్యాయం జరగలేదని పౌల్ట్రీ రైతుల తరపున వెంకటనారాయణ అన్నారు. గత 15 సంవత్సరాలుగా అనేకమంది మంత్రులకు ముఖ్యమంత్రులకు ఎమ్మెల్యేలకు మొరపెట్టుకున్న తమ మాట పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిరంకుశ ప్రభుత్వమని వెంకటనారాయణ విమర్శించారు. రైతుల సమస్యలు చెప్పడానికి సమయం అడిగితే అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని గత ప్రభుత్వం పై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక చెప్పిన మాట చెప్పినట్టుగానే పనులు రద్దుచేసి రైతులకు స్వాంతన చేకూర్చారని తెలిపారు. రైతులపై గత ప్రభుత్వం కేసులు కూడా కోర్టులో వేసిందని వాటిని కూడా తొలగించాలని ఈ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే శంకర్ ద్వారా కోరారు.

**మాట ఇచ్చారు నిలబెట్టుకున్నారు - రామారావు**

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గత ఎన్నికల్లో పోటీ రైతులకు పన్నుల ఎత్తివేత పై మాట ఇచ్చారని దాని ప్రకారం కట్టుబడి ఈరోజు తమ సమస్య తీర్చాలని రైతాంగం తరపున ఆయనకు శతకోటి వందనాలు అంటూ పౌల్ట్రీ రైతు రామారావు వ్యాఖ్యానించారు. ఆనాడు చేతిలో చెయ్యేసి మీ పన్నుల రద్దు అంశం తనపై వదిలివేయాలని మాట ఇచ్చి అది తప్పకుండా నిజాయితీగా ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వంతో మాట్లాడి తమకు న్యాయం చేశారని ధన్యవాదాలు తెలిపారు.

**పౌల్ట్రీ రైతులపై ఉన్న కేసు ఎత్తి వేయాలి - వసంతరావు**

బివి రావు నగర్ పౌల్ట్రీ పన్నుల వ్యవహారంలో మున్సిపల్ శాఖ వేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేసే విధంగా ఎమ్మెల్యే సహకరించాలని రైతు వసంతరావు తెలిపారు. పన్నులు ఎత్తివేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన తెలిపారు.

**ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు సతీష్ - సతీష్**

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పౌల్ట్రీ రైతంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు సతీష్ తెలిపారు. ఇంత పెద్ద స్వాంతన చేకూర్చిన ఎమ్మెల్యే తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక ధన్యవాదాలు అని సతీష్ తెలిపారు.

**పన్నులు తొలగించలేరు అన్నవారికి చెంపపెట్టు.. రఘు**

పనులు తొలగించలేరు.. అది ఎవరి చేతకాదు ఈ ఎమ్మెల్యే ఏం చేయలేడు అన్న కొంతమంది రాజకీయ స్వార్థపరులకు ఇది చెంపపెట్టు లాంటిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాయక్ అన్నారు. పౌల్ట్రీ పన్నుల ఎత్తివేత విషయంలో కొందరు అవాకులు చావాకులు మాట్లాడారని కొంతమంది ఎగతాళి చేశారని అలాంటివారు ప్రభుత్వ నిర్ణయం చెంపపెట్టుగా మారిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు పౌల్ట్రీ రైతంగం బాణాసంచా పేల్చారు. ఎమ్మెల్యేను శుభాకాంక్షలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు కాప రామారావు, మాకినేని వెంకటనారాయణ, ఆనందరావు, వసంత రావు, మక్కపాటి మల్లేశ్వరరావు, నసీరుద్దీన్, మల్లికార్జునరావు, సీతారామారావు, నువ్వుల శ్రీనివాసరావు, మన్నవ సాంబశివరావు బొల్లినేని కోటేశ్వరరావు, కట్ట శ్రీనివాసరావు, మన్నవ హనుమంతరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, ముబారక్ అలీఖాన్ లింగారెడ్డి గూడెం అశోక్ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# షాద్ నగర్ నియోజకవర్గంలో నిధుల జాతర

- కోట్లాది రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణాలకు మహర్దశ
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రోడ్డు పనులకు టెండర్లు ఆహ్వానించినట్లు వెల్లడి



**షాద్ నగర్, మహా:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలో ఆయా ముఖ్యమైన గ్రామాలకు వెళ్లే రహదారులకు మోక్షం లభించనుంది. ప్రత్యేక నిధులతో వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడించారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా మాట్లాడుతూ రోడ్ల గురించి ప్రస్తావించారు. ఎన్ హెచ్ 44 నుంచి వీర్లపల్లి వరకు హెచ్ఎండిఏ నిధుల నుంచి 10 కోట్లు మంజూరు అయ్యాయనీ ఇది బీటీ డబుల్ రోడ్డు అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రూ. 30 కోట్ల నిధులతో కొత్తూరు నుండి మామిడిపల్లి వరకు, రూ.15 కోట్లతో నందిగామ నుంచి నర్సప్పగూడ మీదుగా చెగూరు వరకు, రూ.14 కోట్లతో హాజిపల్లి నుండి అయ్యవారి పల్లి వరకు విస్తరణ పనులతో పాటు, రూ. 18 కోట్లతో కొందుర్గు నుండి కొల్లూరు మీదుగా నవాబ్ పేట వరకు, రూ 19 కోట్లతో కొత్తూరు నుండి కేశంపేట వరకు బీటీ రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన టెండర్లను కూడా ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, చెంది తిరుపతి రెడ్డి, రఘునాయక్, శ్రీను నాయక్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కళ నెరవేరింది



## బీర్ల అయిలయ్య ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదింటి కళ నెరవేర్చడం సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు... గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఒక్క ఇల్లు కూడ నిర్మించి ఇవ్వాలేదన్నారు... గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవని బీర్ల అన్నారు.. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన మార్గం సంధ్య వెంకటేష్ నేడు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిధిగా హాజరై ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంట్లో పాలు పొంగించారు .. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం పట్టు వస్త్రాలు ,మేకపోతును అందించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మొక్కలు నాటిన ప్రముఖులు

**ఆలేరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం నాడు కేంద్ర ప్రభుత్వ పథకం భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం రెండవ విడతలో వివిధ రకాల 75 పూలు,పండ్ల మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారానే ప్రాణవాయువు అభివృద్ధి చెంది వాతావరణ సమతుల్యము చెందుతుందని, ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాతే అప్పుడే ఇంటింట చెట్టు ఊరంతావనంగా విరజిల్లుతుందని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు మంద సోమరాజు, కాంగ్రెస్ నాయకులు ఎండి ఎజాజ్ , బజరంగ్ యూత్ అధ్యక్షులు సీసా శివ స్వామి , ఫ్రెండ్స్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్, పూల సూర్య కుమార్, యాట సందీప్, రాహుల్, ఈశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయులు శివ, కర్ణాకర్, వాసు , బజరంగ యూత్ ఫ్రెండ్స్ క్లబ్బుభ్యులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన కొరకొప్పుల సత్తయ్య గౌడ్, కాలు సర్జరీ కోసం పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ లో చేరారు , కాగా ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సర్జరీ కోసం 75 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైస రాజేష్, చొల్లేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ కురుమ, చొల్లేరు గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది శ్రీనివాస్ గౌడ్, వలిగొండ మండలం రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ , మహ్మద్ జానీ, ఎర్రగుంట స్వామి, కొరకొప్పుల ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు..



## సీఎం రేవంత్.. కటింగ్ మాస్టర్

కేసీఆర్ కట్టిన వాటికి రిబ్బన్ కట్ తప్ప ఏమీ లేదు
బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు

**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్‌ది ఇంట్లో ఈగల మోతా.. బయట పల్లకిల మోతా అని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పంపకాల్లో తేడా వచ్చి మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో వడ్డెర సంఘం నాయకులతో ఆదివారం జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం వడ్డెర సమాజానికి సహాయం చేసిందని చెప్పారు. సిద్దిపేటలో ట్రాక్టర్లు అందించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొరం కొట్టుకునే వడ్డెర సోదరులపై అక్రమ కేసులు పెట్టి డబ్బులు వసూలు చేస్తోందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు హైదరాబాద్‌లో బిల్డింగులు నిర్మించే వడ్డెరసోదరులకు చేతినిండా కూడా పని దొరికేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజల గురించి చూడడం లేదని.. వాళ్ళు తన్నుకోడానికి, వాటాలు పంచుకోవడానికి సరిపోతుందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న కొండా సురేఖ బిడ్డ, నిన్న జూపల్లి కృష్ణారావు ఎలా మాట్లాడుకున్నారో చూశారని.. కేబినెట్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు తిట్టుకున్నారని వ్యాఖ్యానించారు. మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడితేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. హైదరాబాదులో కేసీఆర్ లక్ష డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారని గుర్తుచేశారు. ఇక రేవంత్ రెడ్డి లక్ష ఇళ్లను కూలగొట్టించాడని ఎద్దేవా చేశారు. పేదల ఇళ్లు కూల్చొద్దంటే, హైడ్రా బంద్ కావాలంటే కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. మహిళలకు రూ. 2500 రావాలన్నా, వృద్ధులకు రూ. 4000 పెన్షన్ రావాలన్నా జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడగొట్టాలని పిలుపునిచ్చారు. ఓటుతో రేవంత్ రెడ్డి చెంపలు వాయించి బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి డబ్బు మూటలను, గూండాలను నమ్ముకున్నారని ఆరోపించారు. కేటీఆర్, కేసీఆర్‌తో తాను మాట్లాడి వడ్డెర సోదరులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగాపైకి రావడానికి సంపూర్ణమైన బాధ్యత తీసుకుంటానని హరీశ్ రావు హామీ ఇచ్చారు. ఆరోజు అడగకపోయినా హైదరాబాద్‌లో వడ్డెర సంఘానికి కేసీఆర్ ఎకరం భూమి ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్‌లో వడ్డెర ఆత్మ గౌరవ భవనానికి స్థలాలను కేటాయించిందని.. దాని నిర్మాణానికి డబ్బులు ఇచ్చిందని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అంటే కటింగ్ మాస్టర్ అని ఎద్దేవా చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తుర్కపల్లి, మహా :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులి శంకర్ నాయక్ ,సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.



## లారీ కిందకు దూసుకెళ్లిన స్కూటీ.. మహిళ స్పాట్ డెడ్

**తెలంగాణ :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ శివారులో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. కుక్కలు అడ్డు రావడంతో తప్పించబోయి ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఓ స్కూటీ ఢీకొట్టింది. లారీ కిందకు స్కూటీ దూసుకెళ్లడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు సత్తుపల్లి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ రోడ్డుకు చెందిన మోరంపూడి స్వర్ణలత (55) గా గుర్తించారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



# మరో స్లీపర్ బస్సులో మంటలు

## ప్రయాణికులందరినీ కిందకు దించేయడంతో తప్పిన ప్రమాదం
## బస్సు పూర్తిగా దగ్ధం.. ఆగ్రా-లక్నో ఎక్స్ ప్రెస్‌వేపై ఘటన

**ఢిల్లీ, మహా:** ఆగ్రాలక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై మరో ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. ఢిల్లీ నుంచి లక్నో మీదుగా గోండా ప్రాంతానికి వెళ్తున్న ఏసీ స్లీపర్ బస్సులో రెవ్రి టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం మంటలు చెలరేగాయి. తెల్లవారుజామున 4:45 గంటల ప్రాంతంలో టోల్ ప్లాజాకు 500 మీటర్ల ముందు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులందరినీ కిందకు దించేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని..మంటలు ఆర్పివేశారు. బస్సులో ఉన్న దాదాపు 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. మొదట బస్సు చక్రంలో ప్రారంభమైన మంటలు వాహనంలోని మిగిలిన భాగాలకు వ్యాపించినట్లు డ్రైవర్ జగత్ సింగ్ తెలిపాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న ప్రైవేటు బస్సు యాజమాన్యం ప్రయాణికులకు మరోబస్సును ఏర్పాటు చేసింది. బస్సుకు మంటలు అంటుకోవడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మహా:** ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు నాలుగు విడతలుగా అందచేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసినట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్‌హెచ్ఎల్) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్యమైందని ఆయన తెలిపారు. కేవలం చెల్లింపుల షెడ్యూల్ లో మాత్రమే మార్పులు జరుగుతున్నాయి తప్పితే, లబ్ధిదారులకు మంజూరు చేసే రూ.5 లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బేస్ మెంట్ వరకూ నిర్మాణం పూర్తి అయితే ఒక లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారు. అలాగే ప్రస్తుతం రూఫ్ పూర్తి అయిన తరువాత లబ్ధిదారులకు రూ.2 లక్షలను చెల్లిస్తున్నారు. ఉపాధి హామి పథకం ద్వారా కలుగుతున్న లబ్ధి (90 రోజుల పనిదినాలమొత్తం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) వారి ఖాతాల్లోకే నేరుగా జమ అవుతుంది, ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఇంటి శ్లాబ్ వేసిన తరువాత చెల్లించే మొత్తాన్ని రూ.1 లక్ష 60 వేలుగా అందచేయాలని ప్రభుత్వం నిర్ణయించనట్లు మంత్రి వివరించారు. ఇకపై శ్లాబ్ పూర్తి అయిన తరువాత రూ.1 లక్ష 60 వేలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయి. పరిపాలనా సౌలభ్యం రీత్యా ఈ మార్పులు అనివార్యమయ్యాయని, లబ్ధిదారులు ఈ మార్పును గమనించి ప్రభుత్వంతో సహకరించాల్సిందిగా మంత్రి కోరారు.

# రూ.1,500 కోట్ల సమీకరణకు ఓకే : ఓలా ఎలక్ట్రిక్

సెక్యూరిటీల జారీ ద్వారా రూ.1,500 కోట్ల నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలిపినట్లు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. "రైట్స్ ఇష్యూ, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ), ప్రైవేటు ప్లేస్‌మెంట్ లేదా ఇతర చట్టబద్ధమైన మార్గాల ద్వారా ఈక్విటీ షేర్లు/వారెంట్లు లేదా కన్వర్టబుల్ సెక్యూరిటీలు జారీ చేసి రూ.1,500 కోట్లు సమీకరించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది." అని బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఓలా ఎలక్ట్రిక్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. అయితే నిధుల సమీకరణ కారణాలను మాత్రం వెల్లడించలేదు. 2024 ఆగస్టులో బోర్సులలో లిస్ట్ అయిన ఓలా ఎలక్ట్రిక్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) లో తాజా ఇష్యూ ద్వారా రూ .5,500 కోట్లు సేకరించిన ఏడాది తరుతాత మళ్లీ ఇప్పుడు నిధుల సేకరణకు ఆమోదం లభించడం గమనార్హం. 2025 మేలో, బెంగళూరుకు చెందిన కంపెనీ బోర్డు నాన్‌కన్వర్టబుల్ డిబెంచర్లు, ఇతర రుణ సాధనాల ద్వారా రూ .1,700 కోట్ల వరకు సేకరించే ప్రణాళికలను ఆమోదించింది. సాఫ్ట్ బ్యాంక్, జెడ్ 47, టైగర్ గ్లోబల్ మేనేజ్ మెంట్, ఇతరులతో సహా పెట్టుబడిదారులు ఈ ఏడాది ప్రారంభంలో కంపెనీలో తమ వాటాలను తగ్గించుకున్నారు. ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో కంపెనీ రూ .428 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. ఇది ఒక సంవత్సరం క్రితం రూ .327 కోట్లు కాగా, మార్చిలో రూ .870 కోట్ల నష్టం కంటే తక్కువగా ఉంది. నిర్వహణ ఆదాయం రూ .828 కోట్లు. ఇది ఒక సంవత్సరం క్రితం కంటే దాదాపు సగం.




# ఆ సింగిల్ మైండ్‌సెట్ మస్క్ కంటే ధనవంతున్ని చేసింది!

బిలియనీర్, ఒరాకిల్ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ గురించి కొత్తగా వెలుగులోకి వచ్చిన వీడియో.. ఆయన విజయానికి మూలమైన వ్యక్తిత్వ లక్షణాన్ని బయటపెట్టింది. అదే "సాంప్రదాయ జ్ఞానాన్ని ప్రశ్నించే ధోరణి." ఈ ధోరణి ఆయన్ను మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లింది. చివరికి ప్రపంచ కుబేరుడిగా ఉన్న ఎలాన్ మస్క్ (Elon Musk) సంపదను కూడా అధిగమించే స్థితికి చేర్చింది. ఎల్లిసన్ తన విజయ రహస్యాన్ని వివరిస్తూ, "సాంప్రదాయ ఆలోచనలకు అనుగుణంగా ఉండకండి" అని సలహా ఇచ్చారు. నిపుణుల మాటలను కూడా గుడ్డిగా నమ్మకూడదని, అధికారాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. "నిపుణులు కాబట్టి వారిని అనుమానించకూడదు అనే భావన తప్పు" అని చెప్పిన ఎల్లిసన్, ఈ ఆలోచన పద్ధతి కొంత మందికి తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులతో సంబంధాలను "చాలా బాధాకరంగా" మార్చవచ్చని కూడా అంగీకరించారు. అయినప్పటికీ, ఆయన దృష్టిలో ఉత్సుకత మానవ స్వభావంలోని అత్యంత విలువైన లక్షణం.
సెయిల్ బోట్‌ల రేసింగ్ పట్ల ఆసక్తిని ప్రస్తావిస్తూ,



ఎల్లిసన్ దాన్ని స్వీయఆవిష్కరణకు ఒక రూపంగా వివరించారు. తన కెరీర్‌పై మాట్లాడిన ఎల్లిసన్, ఒరాకిల్, మైక్రోసాఫ్ట్ (Microsoft) మధ్య పోటీ రోజులు తనకు స్వీయ అవగాహనను పెంచాయని తెలిపారు. "ప్రతి రోజూ నా గురించి కొత్త విషయాలు నేర్చుకుంటాను" అని చెప్పారు. ఎల్లిసన్ చివరగా చెప్పిన మాటలు ఆయన తత్వాన్ని స్పష్టంగా ప్రతిబింబించాయి. "నా జీవితంలో నేను ఎన్నో పనులు చేశాను. వాటికి జీతం లభించింది. కానీ ఆ పనులన్నీ ఒకే లక్ష్యానికి, స్వీయ ఆవిష్కరణకు దారితీశాయి" అన్నారు.

# ఇల్లా, ప్లాటా.. వాణిజ్య భవనాల్లో స్థలమా?

**ఇల్లా, ప్లాటా.. లేక వాణిజ్య భవనాల్లో స్థలమా? దేంట్లో తీసుకుంటే భవిష్యత్తులో ధర పెరగడానికి ఆస్కారముంది? ప్రస్తుత పరిస్థితుల్లో ఎందులో పెట్టుబడి పెడితే అధిక రాబడి అందుకోవచ్చు? నివసించడం కోసం ఇల్లు కొనేవారు కొందరైతే.. పెట్టుబడి కోణంలో ఆలోచించి అడుగు వేసేవారు మరికొందరు. అయితే పెట్టుబడి అనేసరికి, నేటికీ అధికశాతం మంది నివాస గృహాలపై దృష్టి సారిస్తారు. అయితే ఈ మధ్య కాలంలో హైదరాబాద్‌లో వాణిజ్య భవనాల్లో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.**



**అందుబాటు ప్రాంతాలిక్కడే..**

నివాసమైనా.. వాణిజ్యమైనా.. అందరికీ అందుబాటులో ఉన్న ప్రాంతంలో భవనాల్ని చేపడితే.. కొనుగోలుదారులు ముందువరసలో ఉంటారనే విషయం నిర్మాణ సంస్థలకు తెలుసు. అందుకే మాదాపూర్, కొండాపూర్, జూబ్లీహిల్స్, మదీనాగూడ, గచ్చిబౌలి, మణికొండ, నానక్‌రాంగూడ, కేపీహెచ్‌బీ కాలనీ వంటి ప్రాంతాల్లో వాణిజ్య సముదాయాల్ని ఎక్కువగా చేపడుతున్నారు. విస్తీర్ణం తక్కువ గల స్థలంలో మదుపు చేయడానికి కొనుగోలుదారులు ఆసక్తి చూపిస్తున్నారని తెలిసింది.

**పక్కాగా చూడాలి**

నగరంలో మొదటి రకం వాణిజ్య సముదాయాల సంఖ్య తక్కువ ఉన్నాయి. వెయ్యి చదరపు అడుగుల నుంచి ఇందులో స్థలాలను కొనుగోలు చేయవచ్చు. వీటిలో పెట్టుబడి పెట్టాక వచ్చే అద్దెలపై 30 శాతం రాయితీ లభిస్తుంది. ప్రాపర్టీ మేనేజర్లు గల వాణిజ్య భవనాల్లో కొనడం ఉత్తమం. అప్పుడే ఆదాయానికి ఢోకా ఉండదు. భవిష్యత్తులో ధర పెరుగుదలా ఎక్కువే ఉంటుంది. నిర్మాణం పూర్తయ్యాక ఆరు నెలల తర్వాతనైనా వాణిజ్య ఆఫీసు సముదాయాలు అద్దెదారులతో నిండుతాయి. సుమారు ఆరేడేళ్లలోపు వంద శాతం పెట్టుబడి వెనక్కి వచ్చే అవకాశముంది.

**వాణిజ్య సముదాయాలా?**

పెట్టుబడి కోణంలో చూసేవారు.. మంచి రాబడిని అందుకోవడానికి.. రెండోసారి ఇల్లు కొనడం బదులు వాణిజ్య లేదా ఆఫీసు సముదాయాల్లో పెట్టుబడి పెట్టడమే మేలని నిపుణులు చెబుతున్నారు. మొదటిసారి ఇల్లు కొనేటప్పుడు లభించే పన్ను రాయితీలు రెండోసారి దొరకవని గుర్తుంచుకోవాలి. నివాస సముదాయాలతో పోలిస్తే వాణిజ్య భవనాల్లో పెట్టుబడి పెట్టేవారికి, నెలసరి అద్దె రెండు రెట్లు ఎక్కువగా గిట్టుబాటవుతుంది. అయితే ధర మాత్రం కొన్ని ప్రాంతాల్లో యాభై శాతం అధికంగా ఉంటుంది. ఉదాహరణకు, నివాస సముదాయాల ధర చదరపు అడుగుకి రూ.3,500 ఉందనుకోండి.. వాణిజ్య సముదాయాల్లో రూ.5,250 దాకా పెట్టాల్సి ఉంటుంది. ప్రాంతాన్ని బట్టి ఈ ధరలో స్వల్ప మార్పులు ఉంటాయి. వాణిజ్య నిర్మాణాల్లో పెట్టుబడి పెట్టాలంటే దాదాపు యాభై శాతం సొమ్మును చేతిలో పెట్టుకుంటేనే ఉత్తమమని నిపుణులు అంటున్నారు. గృహరుణాలతో పోల్చితే వాణిజ్య సముదాయాలను కొనడానికిచ్చే రుణాలపై రెండు నుంచి నాలుగు శాతం దాకా వడ్డీ అధికంగా ఉంటుంది. అలాగని కనిపించిన ప్రతి వాణిజ్య సముదాయంలో పెట్టుబడి పెట్టకూడదు.

**నివాస సముదాయాలా?**

మొదటిసారి ఇల్లు కొనాలని భావించేవారు ఎవరైనా.. ముందుగా నివాస సముదాయాన్ని కొనుగోలు చేయాలి. ఆరంభంలో 20 శాతం సొమ్ము కడితే చాలు.. 80 శాతం వరకూ బ్యాంకు నుంచి గృహరుణం లభిస్తుంది. అంటే తక్కువ సొమ్ముతో సొంతింటి కల తీరుతుంది. అప్పు తీసుకున్న కొన్నాళ్లకే తీర్చక్కర్లేదు. 20-25 ఏళ్ల వరకూ నెలసరి వాయిదాల్ని చెల్లించే వెసులుబాటు ఉంటుంది. గృహరుణం తీసుకున్నాక.. విడతల వారీగా రుణాల్ని తిరిగి కట్టొచ్చు. వడ్డీ, అసలుపై ఆదాయ పన్ను రాయితీ లభిస్తుందని తెలిసిందే. 20 శాతం సొమ్ముతో ఇల్లు కొనుక్కుంటే చాలు.. ఆరేళ్లలో ఆయా ఇంటి విలువ రెట్టింపవుతుంది. ఏడు లేదా ఎనిమిదేళ్లలో అప్పు మొత్తం తీరిపోయే అవకాశముంది. నివాస సముదాయాల రంగంలో ఏటా 12-15 శాతం ఇంటి విలువ పెరుగుతుంది. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో హైదరాబాద్‌లో ఇది సాధ్యమయ్యే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. మంచి ప్రాంతంలో.. టైటిల్ క్లియర్‌గా ఉండి, సంబంధిత నివాస సంఘం ప్రాజెక్టును సమర్థంగా నిర్వహిస్తేనే విలువ పెరుగుతుంది.

## మరో ప్రైవేటు స్లీపర్ బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం


**లక్నో:** యూపీకి చెందిన ఓ ప్రైవేటు బస్సుకు పెను ప్రమాదం తప్పింది. డబుల్ డెక్కర్ ఏసీ స్లీపర్ బస్సులో మంటలు వ్యాపించినప్పటికీ డ్రైవర్ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పింది. ఆదివారం(అక్టోబర్ 26వ తేదీ) ఉదయం ఆగ్రాలక్నో ఎక్స్‌ప్రెస్ వేపై వెళుతున్న సమయంలో ఓ ఏసీ స్లీపర్ బస్సు టైర్ల కింద నుంచి మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన డ్రైవర్.. వెంటనే బస్సును ఆపేసి ప్రయాణికుల్ని కిందకు దించేశాడు. అదే సమయంలో పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం కానీ, గాయాల బారిన పడటం కానీ జరగలేదన్నారు. ఈ ఘటన ఢిల్లీ నుంచి లక్నో మీదుగా గోండా వస్తున్న సమయంలో జరిగినట్లు తెలిపారు. ఆ సమయంలో 39 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. టోల్ ప్లాజాకు 500 మీటర్ల దూరంగా ఉండగా బస్సులో మంటలు వ్యాపించినట్లు పేర్కొన్నారు. బస్సు టైర్ల కింద నుంచి మంటలు రావడంతో దాన్ని రోడ్డుపైనే నిలిపేసిన డ్రైవర్



జగత్ సింగ్ చాలా చాక్యంగా వ్యవహరించినట్లు పోలీసులు ప్రశంసించారు. ఈ ప్రమాదం కారణంగా ఎక్స్‌ప్రెస్ వేపై చాలా సేపు ట్రాఫిక్ స్తంభించిందని, బస్సును అక్కడ నుంచి తొలగించిన తర్వాత ట్రాఫిక్ మళ్లీ యథావిధికి వచ్చినట్లు పేర్కొన్నారు పోలీసులు.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ..

## లొంగిపోయిన మరో 21 మంది మావోలు

**రాయ్‌పూర్:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ. ఆదివారం మరో 21 మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లొంగిపోయిన మావోయిస్టులు కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, మావోయిస్టులు కుయెమారి/కిస్కోడో ఏరియా కమిటీ, కేశ్కల్ డివిజన్ (నార్త్ సబ్ జోనల్ బ్యూరో)కు చెందినవారు. వీరిలో డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేశ్ ఉన్నారు. ఆయుధాలతో సహా లొంగిపోయిన మావోయిస్టుల్లో నాలుగు మంది డివిజన్ స్థాయి కమాండర్లు, తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు ,ఎనిమిది మంది పార్టీ సభ్యులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇక



21 మంది మావోయిస్టుల్లో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు మూడు ఏకే47 రైఫిళ్లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఆరోనంబర్ 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, ఒక బీజీఎల్ ఆయుధాన్ని సరెండర్ చేసినట్లు బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ వెల్లడించారు.

# విజిటర్‌ను వేధించిన భారత నర్సుకు జైలు



**సింగపూర్:** భారతీయ స్టాఫ్ నర్సుకు జైలు శిక్ష పడిన ఉదంతం సింగపూర్‌లో చోటుచేసుకుంది. ఆస్పత్రికి వచ్చిన ఒక పురుషుడిని వేధించినందుకు ఒక మేల్ నర్సుకు శిక్ష పడింది. సదరు మేల్ నర్సు కోర్టు ముందు నేరాన్ని అంగీకరించిన దరిమిలా అతనికి శిక్ష ఖరారయ్యింది. ఒక సంవత్సరం, రెండు నెలల జైలు శిక్షతోపాటు, రెండు బెత్తం దెబ్బలను అతనికి శిక్షగా విధించారు. సింగపూర్‌లోని రాఫెల్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న భారతీయ స్టాఫ్ నర్సు ఏలిపె శివ నాగు(34) జూన్ 18న లైంగిక వేధింపుల ఆరోపణల్లో దోషిగా తేలాడు. 'ది స్ట్రెయిట్స్ టైమ్స్' తెలిపిన వివరాల ప్రకారం రాఫెల్స్ ఆసుపత్రికి వచ్చిన ఒక పురుష సందర్శకుడిని శివ నాగు లైంగిక వేధింపులకు గురిచేశాడు. బాధితుని వయస్సు తదితర వివరాలను కోర్టు పత్రాలలో గోప్యంగా ఉంచారు. జూన్ 18న బాధితుడు నార్త్ బ్రిడ్జ్ రోడ్‌లోని రాఫెల్స్ ఆస్పత్రి వెళ్లాడు. అక్కడ చికిత్స పొందుతున్న తన తాతను చూసేందుకు వచ్చాడని డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూజీన్ పువా వివరించారు. తరువాత ఏలిపె శివ నాగు 'డిస్‌ఇన్‌ఫెక్ట్' చేస్తానంటూ బాధితుని దగ్గరకు వెళ్లి, తన చేతికి సబ్బు రాసుకుని అతనిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూజీన్ పువా కోర్టులో తెలిపారు. ఈ ఘటన తర్వాత బాధితుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యాడు. జూన్ 18న ఈ ఘటన జరిగింది. జూన్ 21న బాధితుడు ఈ ఉదంతంపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో పోలీసులు శివ నాగును అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఆస్పత్రి యాజమాన్యం ఏలిపె శివ నాగును నర్సింగ్ విధుల నుంచి సస్పెండ్ చేసింది.

# థాయ్ రాజమాత సిరికిత్ కన్నుమూత

## పేదల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి .. దేశీయ కళలనూ ప్రోత్సహించిన మాజీ రాణి

**బ్యాంకాక్:** నిరాశ్రయులు, పేదల కష్టాలు పోగొట్టేందుకు రాజ కుటుంబం తరఫున శాయశక్తుల ప్రయత్నించిన థాయ్‌లాండ్ రాజమాత, గతంలో రాణిగా సేవలందించిన సిరికిత్ కితియకారా తుదిశ్వాస విడిచారు. రక్తంలో ఇన్ఫెక్షన్ కారణంగా బ్యాంకాక్‌లోని ఆస్పత్రిలో అక్టోబర్ 17వ తేదీన 93 ఏళ్ల వయసులో ఆమె కన్నుమూశారని థాయ్ లాండ్ రాజకుటుంబ వర్గాలు ప్రకటించాయి. హస్తకళలు సహా దేశవాళీ కళల పునరుజ్జీవానికి ఆమె తనవంతు కృషి చేశారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారు. రాజకుటుంబం తరఫున చేపట్టే పలు ప్రాజెక్టులు ఈమె అజమాయిషీలోనే కొనసాగేవి. పదమూడేళ్ల క్రితం ఈమెకు పక్షవాతం రావడంతో అప్పట్నుంచి ఆరోగ్యం క్షీణించింది. ఆనాటి నుంచి బాహ్య ప్రపంచంలో కనిపించట్లేరు. ఆమె భర్త, రాజు భూమిబల్ అతుల్యతేజ్ 2016 అక్టోబర్‌లోనే పరమపదించారు. రాజమాత సిరికిత్ కుమారుడు మహా వజ్రలాంగ్‌కోర్న్ ప్రస్తుతం థాయిలాండ రాజుగా సేవలందిస్తున్నారు. "తల్లిగారికి థాయ్‌లాండ్ ప్రభుత్వ లాంఛనాలతో అత్యంత ఘనంగా అంత్యక్రియలు చేపడతాం. రాజకుటుంబం, రాజకుటుంబ సేవకులు సహా థాయ్‌లాండ్‌వాసులు ఏడాదిపాటు సంతాపకాలాన్ని పాటించనున్నారు" అని రాజు ప్రకటించారు. రాజమాత మరణవార్త తెలిసి వేలాది మంది అభిమానులు, పౌరులు శనివారం ఉదయమాన్నే ఛౌలాంగ్‌కార్న్ ఆస్పత్రి వద్ద గుమిగూడారు. "ఆమె లేని లోటు దేశంలో పూడ్చలేనిది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయపతాకాన్ని 30



రోజులపాటు అవనతం చేస్తాం. పౌర సేవకులు ఏడాదిపాటు సంతాప దినాలను పాటిస్తారు" అని ప్రధానమంత్రి అనుతిన్ ఛార్న్‌విరాకుల్ ప్రకటించారు.

**యువరాజును పెళ్లాడి..**

ఫ్రాన్స్‌లో థాయ్‌లాండ్ రాయబారిగా పనిచేస్తు న్న నఖత్ర మంగళ, బువా కితియకారా దంపతులకు 1932 ఆగస్ట్ 12న సిరికిత్ జన్మించారు. ఈమె తల్లిదండ్రులు గత ఛక్రి రాజ్యవంశానికి చెందినవాళ్లు. యుద్ధకాలంలో బ్యాంకాక్‌లో చదుకుని రెండో ప్రపంచయుద్ధసమయంలో తండ్రితో కలిసి ఫ్రాన్స్‌కు వెళ్లారు. అదే సమయంలో విద్యాభ్యాసం కోసం థాయ్‌లాండ్ యువరాజు భూమిబల్ పారిస్‌కు వచ్చారు. కారు ప్రమాదంలో ఆస్పత్రిపాలవ్వగా పరామర్శించేందుకు వెళ్లిన సిరికిత్ అతనితో ప్రేమలో పడింది. అప్పు డు ఆమె వయసు కేవలం 16 ఏళ్లు. 1950లో వీళ్ల వివాహం అత్యంత నిరాడంబరంగా జరిగింది.

**పట్టుకు పట్టం**

1970వ దశకంలో సిరికిత్, ఆమె భర్త భూమిబల్ దేశీయ సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించారు. గ్రామాల్లో పేదరికాన్ని పారద్రోలడంతోపాటు గిరిజనులను ఓపియం మత్తుమందు జాడ్యం నుంచి బయటపడేసేందుకు రాణి సిరికిత్ ఎంతో కష్టపడ్డారు. అందుకోసం కొండకోనల్లో పేదల ఇళ్లకు స్వయంగా వెళ్లేవారు. దీంతో అంతా ఆమెను తమ కన్నబిడ్డగా చూసుకునేవారు. అత్యంత స్టైలిష్ వస్త్రధారణలో కనిపించే సిరికిత్ ఎప్పుడూ పేదల ఇళ్లకు వెళ్తూ అందరికీ దగ్గరయ్యారు.
ఇది కొందరు బ్యాంకాక్ సంపన్నులకు నచ్చలేదని గతంలో ఆమె ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. 1976లో రాజరిక అభివృద్ధి ప్రాజెక్టులు మొదలుపెట్టగా వాటిని అమలు బాధ్యతల్ని ఈమె తీసుకున్నారు. పట్టు నేత, ఆభరణాల తయారీ, థాయ్‌లాండ్ సంప్రదాయ చిత్రలేఖనం, పింగాణీ తయారీ పరిశ్రమలను ప్రోత్సహించారు. ఈ రంగాల్లో నైపుణ్యం సాధించేలా వేలాది మంది గిరిజనులకు తగు శిక్షణ ఇప్పించారు.

**ఆమె పుట్టినరోజే మాతృ దినోత్సవం**

సిరికిత్ పుట్టినరోజైన ఆగస్ట్ 12వ తేదీనే థాయ్‌లాండ్ వాసులు మాతృదినోత్సవం జరుపుకుంటారంటే ఆమెకు వాళ్లు ఎంతటి మహోన్నత గౌరవం ఇస్తారో ఇట్టే అర్థమవుతుంది. కాంబోడియా నుంచి వేలాదిగా వలసవచ్చిన శరణార్థులను ఆమె ఆదరించి అక్కునచేర్చుకున్నారు. అడవుల నరికివేతను అడ్డుకుని పర్యావరణ పరిరక్షణకు పాటుపడ్డారు. నిజానికి థాయ్‌లాండ్ దేశ రాజకీయాల్లో రాజకుటుంబం నేరుగా జోక్యంచేసుకోదు. రెండు సార్లు సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకోవడం, చాలా రోజులు కొనసాగిన హింసాత్మక వీధి పోరాటాలు రాజకుటుంబం ఆధిపత్యాన్ని ప్రశ్నించాయి. అయితే 2008లో నిరసనకారుని అంత్యక్రియల్లో పాల్గొని రాజమాత తాము ప్రశ్నించదగ్గ ప్రజాస్వామ్య విధానాలకే కట్టుబడిఉంటామని పరోక్షంగా ప్రకటించారు.


# ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా.. జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు

**కీవ్:** ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తోపాటు పలు ప్రాంతాలు లక్ష్యంగా రష్యా శుక్రవారం రాత్రి క్షిపణులు, డ్రోన్లతో దాడులు కొనసాగించింది. ఈ దాడుల్లో నలుగురు చనిపోగా, 20 మంది వరకు గాయపడ్డారు. కీవ్‌పై వేకువజామున జరిగిన బాలిస్టిక్ క్షిపణి దాడిలో ఇద్దరు చనిపోగా, 13 మంది గాయపడ్డారు. దాడుల్లో ఒక భవనానికి నిప్పంటుకుంది. కూల్చిన క్షిపణి శకలాలు బహిరంగ ప్రదేశంలో పడిపోవడంతో సమీపంలోని వాహనాలు, భవనాల కిటికీల అద్దాలు ధ్వంసమయ్యాయని అధికారులు తెలిపారు. నీప్రోపెట్రోవిస్క్ ప్రాంతంపై జరిగిన మరో దాడిలో ఇద్దరు చనిపోగా ఏడుగురు క్షతగాత్రులయ్యారు. పలు అపార్టుమెంట్ భవనాలు, నివాస గృహాలు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. రష్యా ప్రయోగించిన 9 క్షిపణులు, 63 డ్రోన్లకు గాను నాలుగు మిస్సైళ్లు, 50 డ్రోన్లను మధ్యలోనే కూల్చివేసినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది.

**పేట్రియాట్‌లు కొంటాం: జెలెన్‌స్కీ**

నిత్యం భయపెడుతున్న రష్యా దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు వెంటనే పేట్రియాట్ రక్షణ వ్యవస్థలను తమకు సమకూర్చాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా, యూరప్, జీ7 దేశాలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నగరాలకు రక్షణ కల్పించేందుకు అమెరికా నుంచి త్వరలోనే 25 పేట్రియాట్ వ్యవస్థల ను కొనుగోలు చేయనున్నామన్నారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ అధ్యక్షతన లండన్‌లో జరుగుతున్న యూరప్ దేశాల నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఒక వేళ కాల్పుల విరమణ జరక్కుంటే రానున్న రోజుల్లో రష్యా దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని జెలెన్‌స్కీకి వారు హామీ ఇచ్చారు.





మహా పత్రిక






# సినీ ఇండస్ట్రీలో పురుషాహంకారం.. ఎన్నో పోరాటాలు చేశా!

సినిమా ఇండస్ట్రీలో కొనసాగాలంటే పురుషాహంకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఈ విషయంలో తాను ఎన్నో పోరాటాలు చేశానని జాన్వీ కపూర్ వెల్లడించారు. 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో సినిమా ఇండస్ట్రీలో తాను ఎదుర్కొన్న కొన్ని సమస్యలపై జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. "ఫిల్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ నుంచే నేను ఇండస్ట్రీకి వచ్చినప్పటికీ.. ఇక్కడికి వచ్చాకే కొన్ని కొత్త విషయాలు నేర్చుకున్నాను. సినిమా ఇండస్ట్రీలో రాణించాలంటే పురుషాహంకారాన్ని ఎదుర్కోవాలి. ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నా అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పగలను. అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నా అభిప్రాయాన్ని నేను స్వేచ్ఛగా చెప్పలేక పోతున్నాను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా చె ప్పాలి. ఇందుకు చాలా నేర్పు కావాలి. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. కొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను నచ్చలేదని స్ట్రయిట్‌గా చెప్పకుండా నాకు అర్థం కావడం లేదు అని చెప్పకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి.

కొన్నిసార్లు మౌనంగా ఉండి పోవాల్సి వచ్చింది. ఇలా ఎన్నో రాజకీయాలను ఎదుర్కొన్నాను" అని చెప్పకొచ్చారు జాన్వీ కపూర్. ఈ షోకు ఓ వ్యాఖ్యాతగా ఉన్న ట్వింకిల్ ఖన్నా కూడా జాన్వీ కపూర్ మాటలను స పోర్ట్ చేస్తూ, 1990 సమయంలో తాను ఈ తరహా పరిస్థితులను ఫేస్ చేశానని చె ప్పారు.






# అందులో అసభ్యత ఎక్కడుంది

బహు భాషా కథానాయికల్లో ఒకరు నటి మడోనా సెబాస్టియన్(Madonna Sebastian). ఈ మాలీవుడ్ బ్యూటీ మాతృభాషతో పాటు కన్నడం, తమిళం, తెలుగు భాషల్లో నటిస్తూ దక్షిణాది కథానాయకిగా గుర్తింపు పొందారు. తమిళంలో విజయ్ సేతుపతికి కాదలుమ్ కడందు పోగుమ్, కవన్, జూంగా చిత్రాల్లో నటించారు. అదేవిధంగా ఇటీవల ప్రభుదేవా సరసన జాలీ ఓ జింఖానా చిత్రంలో నటించారు. అయితే తన 13 ఏళ్ల కెరీర్లో చాలా తక్కువ చిత్రాల్లోనే నటించారు. ఏదేమైనా ఎందుకనో అనుకున్న స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేక పోయారు. ఇటీవల లియో చిత్రంలో విజయ్‌కు చెల్లెలిగా నటించారు. హీరోయిన్లకు అవకాశాలు రావాలంటే ఇప్పుడు ఏకైక మార్గం గ్లామర్‌గా మారింది. ఇందుకు నటి మడోనా సెబాస్టియన్ అతీతం కాదనిపించారు. ఇటీవల గ్లామరస్ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ వార్తలో నానుతున్నారు. ఇదే క్రమంలో నెటిజన్ల విమర్శలను ఎదుర్కొంటున్నారు. అయితే విమర్శలు హీరోయిన్లకు కొత్తవి కాదు కాబట్టి ఈ అమ్మడు కూడా వాటిని తిప్పి కొడుతున్నారు. పైగా అందాలు ఆరబోత తప్పేమీ కాదు అంటూ సమర్థించుకుంటున్నారు. గ్లామర్‌కు అసభ్యతకు మధ్య వ్యత్యాసం తెలిస్తే చాలు అని అన్నారు. గ్లామర్‌ను విమర్శించడానికి ఏమీ లేదన్నారు. మొత్తం మీద తను గ్లామర్‌కు గేట్లు తెలిసినట్లు ఈ అమ్మడు చెప్పకనే చెప్పారని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# బాలీవుడ్ నటుడు సతీశ్ షా కన్నుమూత




**ముంబై:** ప్రముఖ బాలీవుడ్ నటుడు, టీవీ కళాకారుడు సతీశ్ షా అనారోగ్యంతో కన్ను మూశారు. ఆయన వయసు 74 ఏళ్లు. చాలా రోజులుగా మూత్ర పిండాల వైఫల్యంతో బాధ పడుతున్నారు. ముంబై బాంద్రా ఈస్ట్‌లోని స్వగృహంలో ఉండగా హఠాత్తుగా ఆరోగ్యం క్షీణించడంతో హిందూజా ఆసుపత్రికి తరలించామని సతీశ్ షా మిత్రుడు అశోక్ పండిట్ చెప్పారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం సతీశ్ షా తుదిశ్వాస విడిచినట్లు వెల్లడించారు. సతీశ్ షాను బతికించడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని హిందూజా హాస్పిటల్ వర్గాలు తెలియజేశాయి. ఆయనను మూడు నెలల క్రితం మూత్ర పిండాల మార్పిడి శస్త్ర చికిత్స జరిగినట్లు మిత్రుడొకరు చెప్పారు. ఆదివారం సతీశ్ షా అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయన మృతిపట్ల పలువురు బాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుం టున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. కాజోల్, ఫరా ఖాన్, కరణ్ జోహార్, ఆర్. మాధవన్ తదితరులు సతీశ్ షాతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

**హాస్యనటుడిగా విశేషమైన గుర్తింపు**

సతీశ్ షా 1951 జూన్ 25న జన్మిం చారు. డిజైనర్ మధు షాను వివాహం చేసుకున్నారు. నటనపై ఆసక్తితో ఫిలిం అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇం డియా(ఎఫ్‌టీఐఐ) నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. 1978లో అరవింద్ దేశాయ్ కీ అజీబ్ దస్తాన్, 1979లో గామన్, 1981లో ఉమ్రావ్ జాన్ చిత్రాల్లో చిన్నచిన్న పాత్రల్లో నటించారు. 1983లో విడుదలైన జానే భీ దో యారో చిత్రంతో ఆయన పేరు అందరికీ తెలిసింది. అవినీతిపరుడైన మున్సిపల్ కమిషనర్‌గా ఆయన నటన అందరినీ ఆకట్టుకుంది. టీవీ సీరియళ్లలో నూ సత్తా చాటారు. 1984లో ప్రసారమైన యే జో హై జిందగీలో 55 ఎపిసోడ్లలో 55 భిన్నమైన పాత్రలు పోషించారు. 2000 సంవత్సరంలో ప్రసారమైన సారాభాయ్ వర్సెస్ సారాభాయి సీరియల్ సతీశ్ షాకు విశేషమైన పేరు ప్రఖ్యాతలు తెచిచ్చపెట్టింది. ఇదే సీరియల్ 2017లో పునఃప్రసారమైంది. పలు బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో సతీశ్ షా నటించారు. కబీ హా కబీ న, దిల్వాలే దుల్హా నియా లే జాయేంగే, మై హూ నా, కల్ హో న హో, ఓం శాంతి ఓం, ఫనా, అఖేలే హమ్ అఖేలే తుమ్, హమ్ ఆప్కే హై కౌన్, ముజ్‌సే షాదీ కరోగీ, సాతియా, కహో నా ప్యార్ హై, జుడ్వా వంటి చిత్రాల్లో హాస్యరసం పండించి ప్రేక్షకులను అలరించారు.

# అప్పుడు నీడ పోయింది.. ఇప్పుడు గేది దెయ్యం



తెలుగులో ఇప్పటివరకు చాలా హారర్ సినిమాలు వచ్చాయి. దాదాపుగా ప్రతిదానిలోనూ పెద్దవాళ్లు లేదంటే ఓ వయసు ఉండే పిల్లలు చనిపోయి దెయ్యాలుగా మారడం చూస్తుంటాం. కానీ 9 నెలల పిల్లాడు దెయ్యమై పగ తీర్చుకుంటే ఎలా ఉంటుంది? అనే కాన్సెప్ట్‌తో టాలీవుడ్‌లో ఓ మూవీ తీస్తున్నారు. అదే 'నెపోలియన్ రిటర్న్స్'. గతంలో నీడ పోయింది సర్ అనే స్టోరీతో మూవీ తీసిన ఆనంద్ రవి అనే దర్శకుడు.. ఇప్పుడు ఈ మూవీతో వస్తున్నాడు. దర్శకత్వం వహించడంతో పాటు హీరోగానూ ఆనంద్ రవి నటిస్తున్నాడు. ఆటో రాంప్రసాద్, దివి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతానికైతే గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో గేదె దెయ్యం వచ్చింది, నన్ను పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయమంది అనే డైలాగ్స్ చెప్పారు. కానీ ఆదివారం జరిగిన ఈవెంట్‌లో దర్శకహీరో ఆనంద్ రవి మాట్లాడుతూ.. మెయిన్ ప్లాట్ ఏంటో చెప్పాడు. 9 నెలల వయసు అంటే సరిగా నిలబడం, నడవడమే రాదు. అలాంటిది పిల్లాడు దెయ్యంగా మారి పగ తీర్చుకోవడం అనే పాయింట్ బాగానే ఉంది. కానీ దాన్ని ప్రెజెంట్ చేస్తారో చూడాలి?

# మా ముగ్గురిని తిట్టడం ఆపండి



రీసెంట్ టైంలో పాన్ ఇండియా రేంజులో 'కాంతార 1' సినిమాకు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇంకా వస్తూనే ఉంది. తమిళనాడులోనూ ఈ చిత్రాన్ని బాగానే ఆదరించారు. అయితే ఇలాంటి మూవీస్ హిట్ అయిన ప్రతిసారి మా ముగ్గురు దర్శకుల్నే కొందరు తమిళ ఫ్యాన్స్ ఎందుకు తిడుతున్నారో అర్థం కావట్లేదని ప్రముఖ డైరెక్టర్ పా. రంజిత్ అసహనం వ్యక్తం చేశాడు. 'బైసన్' సక్సెస్ మీట్‌లో ఈ వ్యాఖ్యలు చేశాడు.

**ఇంతకీ అసలేమైంది?**

''కాంతార' లాంటి సినిమాలు భారీ విజయాన్ని అందుకున్నప్పుడు.. కొందరు కోలీవుడ్ ఫ్యాన్స్ ముగ్గురు తమిళ దర్శకుల్ని తక్కువ చేసి మాట్లాడు తూ ఉంటారు. మేమే తమిళ ఇండస్ట్రీని చెడగొట్టా మని విమర్శిస్తుంటారు. గత రెండేళ్లలో కోలీవుడ్‌లో 600కి పైగా మూవీస్ రిలీజ్ అయ్యాయి. మరి వీళ్లలో ఎంతమంది తమిళ సినిమా స్థాయిని పెంచగలిగా రు?' అని పా. రంజిత్ ఫైర్ అయిపోయాడు. తెలుగు, కన్నడ ఇండస్ట్రీలో కమర్షియల్, రూటెడ్ సినిమాలు వస్తున్నాయి. వందల వేల కోట్ల వసూళ్లు సాధిస్తు న్నాయి. తమిళంలో మాత్రం ఏ దర్శకులు కూడా ఆ ఫీట్ సాధించలేకపోతున్నారు. దీంతో రీసెంట్ టైంలో కొందరు తమిళ నెటిజన్లు, రివ్యూయర్స్.. డై రెక్టర్స్ పా. రంజిత్, వెట్రిమారన్, మారి సెల్వరాజ్‌పై పడ్డారు. కులం, అణిచివేత సబ్జెక్ట్స్‌తో మాత్రమే వీళ్లు సినిమాలు తీస్తున్నారని, అందువల్లే తమిళ ఇం డస్ట్రీ నాశనమైపోతుందని విమర్శించారు. ఆ కామెం ట్స్‌కి హర్ట్ అయిన పా.రంజిత్.. ఇప్పుడు కౌంటర్ ఇచ్చాడు. ఇదే ఈవెంట్‌లో పా.రంజిత్ మాట్లాడు తూ.. 'సోషల్ మెసేజ్ ఉండే సినిమాలని అర్థం చేసు కోకుండా వాటిపై కులం అనే ముద్ర వేయొద్దు. ప్రేక్ష కులు ప్రేమతో సినిమాల్ని చూస్తారు. కానీ ట్రోల్స్.. ఓ మూవీని చూడకముందే చాలామందికి ఓ అభిప్రా యాన్ని కలుగజేస్తున్నాయి' అని చెప్పుకొచ్చాడు. పా.రంజిత్ విషయానికొస్తే.. రజినీకాంత్‌తో కబాలి, కాలా లాంటి మూవీస్ తీశాడు. తమిళంలో వీటికి ఓ మాదిరి ఆదరణ వచ్చింది. తెలుగులో మాత్రం రెండు ఫ్లాప్ అయ్యాయి. గతేడాది 'తంగలాన్' అనే మూవీతో వచ్చాడు. ఇది కూడా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టేసింది.

# చిరంజీవి.. ఈసారి తమిళ హీరోతో?



రీఎంట్రీ ఇచ్చిన తర్వాత చిరంజీవి వరస సినిమాలైతే చేస్తున్నారు గానీ ఎందుకో అనుకున్నంతగా వర్కౌట్ కావట్లేదు. చాన్నాళ్ల క్రితం రూట్ మార్చిన చిరు.. వీలైనంత వరకు యువ దర్శకులతోనే కలిసి పనిచే స్తున్నారు. అలా ప్రస్తుతం ఈయన చేతిలో నాలుగు మూవీస్ ఉన్నాయి. సెట్స్ పైన మాత్రం రెండింటి పని నడుస్తోంది. ఇప్పుడు ఓ క్రేజీ రూమర్ బయటకొచ్చిం ది. ప్రస్తుతం 'విశ్వంభర'తో పాటు అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' అనే మూవీ చేస్తున్నారు. ఇది సంక్రాంతికి థియేటర్లలోకి రానుంది. ఇందులో చిరుతో పాటు వెంకటేశ్ కూడా స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఈ మేరకు కొన్నిరోజుల క్రితమే వెంకీ షూటింగ్‌లోనూ పాల్గొన్నారు. ఇది పూర్తయిన తర్వాత బాబీ దర్శకత్వంలో చిరు మరో మూవీ చేయబోతున్నారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఓ రూమర్ వినిపిస్తుంది. చిరుబాబీ కాంబో ప్రాజెక్ట్ గురించి కొన్నాళ్ల క్రితం అనౌన్స్‌మెం ట్ వచ్చింది. వచ్చే ఏడాది ఇది సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఈ మూవీలో తమిళ హీరో కార్తీ.. కీలక పాత్రలో నటించబోతున్నాడనే టాక్ వినిపిస్తుంది. ఇది నిజమే కావొచ్చు. ఎందుకంటే గత కొన్నేళ్లుగా చిరు సినిమాల్లో ఎవరో ఓ హీరో అతిథి పాత్రల్లో కనిపి స్తూనే ఉన్నారు. 'ఆచార్య'లో రామ్ చరణ్, 'గాడ్ ఫా దర్'లో సల్మాన్ ఖాన్, 'వాల్తేరు వీరయ్య'లో రవితేజ.. ప్రస్తుతం చేస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు'లో వెంకటేశ్‌తో ఇలా ఫార్ములా ఫాలో అయిపోతున్నట్లు కనిపిస్తుంది. అలా కార్తీతో త్వరలో స్క్రీన్ షేర్ చేసుకో నున్నారట. మరి ఇది నిజమా కాదా అనేది కొన్నాళ్లు ఆగితే తెలుస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com